# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 16, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




16లో..

## నూతన రెవెన్యూ చట్టం భూభారతిపై ప్రజలకు అవగాహన సదస్సులు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త: భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, ములుగు జిల్లాలోనిరెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ అధికార బృందాలు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు.

## పేరు పెద్దది.. బుద్ధి చిన్నది

- వ్యవసాయ మార్కెట్‌లో రూ.కోట్లలో గోల్‌మాల్
- రైతును దగా చేస్తున్న వ్యవసాయ మార్కెట్ ట్రేడర్స్
- ఒక్కో రైతు వద్ద బస్తాకు రూ.20కటింగ్ చేస్తున్న జి.కే, బాలాజి ట్రేడర్స్
- చిట్టాబుక్ లేకుండానే కొనుగోళ్లు చేపడుతున్న ట్రేడర్స్
- వత్తాసు పలుకుతున్న మార్కెట్ అధికారి
- తమకెమి పట్టనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు




2 లో..

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో కొందరు ట్రేడర్స్ వ్యవహారశైలి పేరు గొప్పది బుద్ధి చిన్నది అన్న చందంగా తయారైంది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈనామ్ మార్కెట్‌లో ఎలాంటి కమిషన్ కటింగ్ చేయకుండా సదుపాయం కల్పించింది. అందుకు భిన్నంగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ట్రేడర్స్ రైతుల వద్ద రూ.20కటింగ్ చేస్తూ నిండా ముంచెస్తున్నారు. మార్కెట్‌లో కొనుగోలు చేసిన ఒక్కో బస్తాకు రూ.20చొప్పున కటింగ్ చేసి దడ్వాయికి రూ.6, హామాలికి రూ.7.50చొప్పున ఇస్తున్నామని మార్కెట్ అధికారులు చెబుతున్నారు. దీంతో మిగిలిన డబ్బులు ఎవరి జేబులోకి చేరుతున్నాయని రైతులు ప్రశ్నిస్తున్నారు.




2 లో..



## పెద్దపులిని.. కట్టడిచేయలేరా?



2 లో..

- ఆవులకోసం పొదల్లో పొంచి ఉన్న పెద్దపులి
- వట్టివాగులోనే ఆహారం కోసం సంచారం
- ఫారెస్టు అధికారులు నాలుగురోజులుగా అడవిలో గాలింపు

తాడ్వాయి, ప్రభాతవార్త : మూడు రోజులుగా ములుగు జిల్లాలో తిష్టవేసి పెద్దపులి వణికిస్తున్నది, బయ్యక్కపేట అడవిలో పెద్దవాగు, వట్టివాగులో సంచరిస్తున్నట్లు పశువుల కాపరులు అడుగులు చూసి గుర్తించి ఈవిషయాన్ని ఫారెస్టు అధికారులకు తెలిపారు. పెద్దపులిని కట్టడిచేయలేరా? అని చుట్టుపక్కల..

## భూమి హక్కుల రికార్డుగా భూ భారతి



16లో..

**భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**


ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తహసీల్దార్లు, ఎంపిఓలు, ఏఈఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుల గురించి, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి నూతన ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ చట్టం కింద హక్కుల రికార్డ్ ను రూపొందించడం,భూమి పై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు భూ భారతిలో..


# పేరు పెద్దది.. బుద్ధి చిన్నది



**మొదటిపేజీ తరువాయి**

ఇట్టి విషయంపై రైతులు ట్రేడర్స్‌ను ప్రశ్నించగా మా గుమాస్తాకు ఒక రూపాయి ఇస్తున్నామని చెప్పగా మా డబ్బులను మీ గుమాస్తాకు ఇవ్వడమేంటని అడుగగా అది అంతే మా ఇష్టమని రైతులపై దురుసుగా ప్రవర్తిన్నారు. మిగిలిన డబ్బులు ఏటు వెళ్తున్నాయంటే అది మార్కెట్ అధికారులను అడుగాలని బహిరంగంగానే చెబుతున్నాడు. మరో పక్క వ్యవసాయ మార్కెట్‌లోని జి.కె, బాలాజి ట్రేడర్స్ చిట్టాబుక్‌లు లేకుండానే కొనుగోళ్లు చేసి తమ సొంత చిట్టీలపై కొనుగోలు వివరాలు నమోదు చేసి





రైతులకు అందజేస్తున్నారు. ట్రేడర్స్‌కు చెందిన ఏసి గోదాముల్లో కంటాలు పెట్టే సమయంలో మార్కెట్‌కు చెందిన దడ్వాయి లేకుండానే గోదాం యజమాని స్వయంగా కాంటాలు పెట్టుకుంటున్నారు. సొంత చిట్టీలపై రాసి ఇవ్వడం అంటే మార్కెట్‌కు వచ్చే భారీ ఆదాయానికి గండి కొడుతున్నారనడానికి ఇదే నిదర్శనం. దడ్వాయిలు కాంటాలు వేసి రైతులకు ఒక చిట్టీ, మరో చిట్టీ మార్కెట్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. దానికి విరుద్ధంగా మార్కెట్‌కు చెందిన ట్రేడర్స్ వ్యవహరిస్తున్నారు. మార్కెట్ తక్‌పట్టిలు ఉంటే రైతు కొంత ధైర్యం ఉంటుందని మార్గమద్యలో అనుకొని ప్రమాదం జరిగినా తమకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. అదేవిధంగా తెల్లకాగితాలపై ట్రేడర్స్ కొనుగోలు వివరాలు ఇస్తే అనుకొని పరిస్థితుల్లో ట్రేడర్స్‌కు నష్టాలు వచ్చినప్పుడు తెల్లకాగితంతో మేము ఎవర్ని అడుగాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ అధికారి కూడా ట్రేడర్స్‌కే వత్తాసు పలుకడం గమనార్హం.

**ట్రేడర్స్ దందా:**

మార్కెట్‌కు వచ్చిన రైతు నుండి ఒక్కో బస్తాకు రూ.20కటింగ్ చేసి అందులో దడ్వాయికి రూ.6, హామాలికి రూ.7.50ఇవ్వగా, మిగిలిన 6.50రూపాయలు రోజుకు సుమారుగా 15వేల బస్తాలకు పైగా వస్తుండడంతో మొత్తంగా రోజుకు ఒక లక్షకు పైగా మిగులుతున్నాయని గత రెండు మూడు నెలల నుండి కోట్లలో దందా కొనసాగిస్తున్నారు. ఈ దాందాలో ఎవరి వాటా ఎంత అనేది తేలాల్సి ఉంది.

**రైతులు మాట్లాడుతూ..**

రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేస్తామని చెబుతుంటే మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ట్రేడర్స్ రైతును కటింగ్‌ల పేరుతో నట్టేట ముంచేస్తున్నారు. అప్పులు చేసి పంట సాగుచేస్తే విత్తనాల్లో నాసిరకం ఇవ్వడం ఒక పక్క అయితే మరో పక్క పురుగు మందుల్లో మోసం ఇవన్ని తట్టుకొని సంవత్సరం మొత్తం ఎండనక, వాననక కష్టం చేసి పంటను పండించి తీరా మార్కెట్‌కు తీసుకొస్తే ఇక్కడ ట్రేడర్స్, మార్కెట్ అధికారులు కుమ్మక్కై మా రైతుల జేబులు గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా వద్ద ఒక్కో బస్తాకు రూ.20కటింగ్ చేసి వారు సొంతంగా పెట్టుకున్న గుమాస్తాలకు మా డబ్బులు ఇవ్వడం మరీ దారుణమన్నారు. ఇది ఇలా ఉంటే ఈనామ్ మార్కెట్‌లో ట్రేడర్స్ రైతుకు డబ్బులు ఇచ్చే ముందు ఎలాంటి కటింగ్ లేకుండా ఇవ్వాల్సి ఉండగా ఒక్కో రైతు వద్ద వెంటనే డబ్బులు ఇస్తే రెండు రూపాయల కటింగ్, మర్నాడు ఇస్తే ఒక రూపాయి కటింగ్ చేస్తున్నారని మాకు ఈ కటింగ్ లేకుండా డబ్బులు కావాలంటే వారు బదులుగా చెక్ ఇచ్చి మరీ అందులో కూడా కటింగ్ చేస్తూన్నారని ఆ డబ్బులు వారం రోజుల తర్వాత అట్టి డబ్బులు మా ఖాతాలో జమ చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. తీరా డబ్బులు చేతికి వచ్చే సమయంలో ఇప్పటికైనా ఇలాంటి ట్రేడర్స్‌ను,



వారికి సహకరిస్తున్న మార్కెట్ అధికారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**-మార్కెట్ చైర్మన్ వివరణ:**

మహబూబాబాద్ ఈనామ్ మార్కెట్‌లో రైతుల నుండి ఎలాంటి కమిషన్ కటింగ్ చేయకూడదని, మార్కెట్‌లో రైతుల వద్ద ఒక్కో బస్తాకు రూ.20కటింగ్ చేస్తుండడం నా దృష్టికి రాలేదని ఇట్టి విషయంపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## అశ్వద్ధామ రెడ్డి కార్మికులకు ఏమి చేశాడో కార్మికులకు తెలుసు

### సమ్మె నోటీసు జేఏసీగా ఇవ్వలేదు

### ప్రభుత్వ తొత్తు సంఘాలు ఏవో కార్మికులకు తెలుసు

### ఎం ఆర్ రెడ్డి టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి

*ఏప్రిల్ 15, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ఇటీవల కొన్ని పత్రికలలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన అశ్వద్ధామ రెడ్డి పై టీఎంయూ నుంచి బహిష్కరించిన వారు అశ్వద్ధామ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు చేసిందేమీ లేదు అనడం హాస్యాస్పదంగా ఉందని టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర నాయకుల మోచేతి నీళ్లు తాగి తెలంగాణ సాధన కోసం సకల జనుల సమ్మె చేస్తున్న సమయంలో అప్పటి ఎన్ఎంయు లోని కొంతమంది నాయకులు ఉద్యమానికి ద్రోహం తలపెట్టే సమయంలో అశ్వద్ధామ రెడ్డి ఆ నాయకులకు ఎదురు తిరిగి ఉద్యమాన్ని నీరుగార్చకుండా మరికొన్ని రోజులు ఉద్యమాన్ని కొనసాగించిన ఘనత అశ్వద్ధామ రెడ్డి దేనని ఎమ్మార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలోంచి పుట్టిన యూనియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ అని దాని వ్యవస్థాపకులు అశ్వద్ధామ రెడ్డి అని ఆయన నాయకత్వంలో మొట్టమొదటి చేరింది మేమేనని, మధ్యలో వచ్చిన కొంత మంది యూనియన్ వ్యవస్థాపనలో మేమున్నామని పట్టుమని పదిమంది లేని వారు టీఎంయూ మాదేనని చెప్పడం దెయ్యాలకు వేదాలు వర్ణించినట్లే ఉందని అన్నారు. 55 రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మెలో జేఏసీ చైర్మన్ గా కార్మికుల పక్షాన నిలబడి కెసిఆర్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధైర్యశాలి, ఆర్టీసీ కార్మికుల ఆశాజ్యోతి అశ్వద్ధామ రెడ్డి అని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ అశ్వద్ధామ రెడ్డి పై అనేక దాడులు చేయడమే కాకుండా, ఉద్యోగం నుండి తొలగించిన చెక్కుచెదరకుండా కార్మిక శ్రేయసే తన శ్రేయస్సు అని కార్మికుల పక్షాన నిలబడ్డ అశ్వద్ధామ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేసే వారికి కార్మికులు త్వరలోనే తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. కెసిఆర్ మోచేతి నీళ్లు తాగింది ఎవరో, కవితమ్మ మోచేతి నీళ్లు తాగింది ఎవరో ఆర్టీసీ కార్మికులకు తెలుసని, టీఎంయూ నుండి బహిష్కృతులైన వారు టీఎంయూ మాదేనంటూ తమ పబ్బం గడుపుకోవడానికి కవితమ్మ కాళ్లు పట్టుకొని ఉద్యోగాలు కాపాడుకుంది ఎవరో ఆర్టీసీ కార్మికులకు తెలుసని ఎమ్మార్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ పంచన చేరి టిఎంయూ నాదే నటు ప్రభుత్వ లేబర్ కమిషనర్ వద్ద తనకు సభ్యులే లేని వ్యక్తి టీఎంయూ నాదేనని కెసిఆర్ కవితమ్మ ల ద్వారా లేబర్ కమిషనర్ను ప్రక్కదారి పట్టించి టీఎంయూ వ్యవస్థాపకుడుగా తమ పేరు రాయించుకున్న వారిపై కోర్టులో అశ్వద్ధామ రెడ్డి పిటిషన్ వేయడం జరిగిందని, కోర్టు తీర్పు పెండింగ్లో ఉండగానే టీఎంయూ నాదేనంటూ తిరుగుతున్న టీఎంయూ బహిష్కృత వ్యక్తులకు త్వరలోనే తగిన గుణపాఠం జరుగుతుందని ఎం ఆర్ రెడ్డి అన్నారు. మరో ప్రక్క జాయింట్ యాక్షన్ కమిటీ అంటూ సమ్మె నోటీసు ఇచ్చిన యూనియన్లు సమ్మె నోటీస్ ఇచ్చే విషయమే అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని టీఎంయూ కి తెలుపలేదని సమ్మె నోటీసు ఇచ్చే ముందు అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చి జేఏసీగా సమ్మె నోటీసు ఇవ్వాల్సింది పోయి తమ సంఘానికి, కార్మిక లోకానికితమ యూనియన్ పేరు రావాలనుకుంటూ ఓట్ల కాలం కోసం కార్మికులను పక్కదారి పట్టిస్తూ ఆర్టీసీలో ఎన్నికలు జరిగితే ఓట్లు పొందాలనే దుర్దేశంతో కార్మికుల పక్షాన సరిగ్గా నిలబడలేని సంఘాలు జేఏసీగా ఏర్పడి సమ్మె నోటీసు ఇవ్వటం కార్మికులను మోసం చేయడమే తప్ప మరేది కాదని ఎమ్మార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికైనా కార్మిక సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే నిజమైన పోరాటం చేయాలనుకుంటే అన్ని సంఘాలను ఒకే తాటిపై తీసుకురావాలని అన్నారు. అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ మజ్దూర్ యూనియన్ విశాల ఐక్యత కోసం ఎప్పుడు ముందుంటుందని విశాల ఐక్యత కోసం అన్ని సంఘాలు ఏకమై ఒకే తాటిపై ఏర్పడి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆర్ రెడ్డి అన్నారు.

# పెద్దపులిని.. కట్టడిచేయలేరా?





**మొదటిపేజీ తరువాయి**

గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆవులగుంపులపైబడి రోజుకో ఆవును చంపితింటుంది. ఆవులె చంపుతుందో లేక పశువుల కాపరులను, గ్రామాలలో గ్రామస్తులపై దాడిచేస్తుందో తెలియని పరిస్థితులు, నెలకొన్నాయి. ఫారెస్టు అధికారులు రావడం రోజంతా అడవిలో వాగులో గాలించి అడుగులను గుర్తించి సాయంత్రం తిరిగి పోతున్నారు. ఇప్పటికి మూడురోజులుగ వశులను అడవికి మేతకోసం వెల్లనీయడం లేదు,పెద్దపులి ఈ అడవినుంచు పోయెదాక పశువులను అడవికి విడవద్దని అనడం ఏమాత్రం బాగాలేదంటున్నారు బయ్యక్కపేట,దాటి ఐలాపురం అడవి వాగులో సంచరిస్తుంది. అటు మేడారం, ఇటుబోల్లగూడెం, నీలాలతోగు గ్రామాలు బిక్కబిక్క మంటున్నాయి.

**రెండుజిల్లాల అధికారులు గాలింపు..**

ఇటు ములుగు జిల్లాలోని మూడుమండలాలు, భూపాలపెల్లి ఏరియా రేంజర్ రాంమ్మూర్తి అద్వర్యంలో బయ్యక్కపేట అడవులను సందర్శించారు. మూడువైపుల అడవులు, దొబ్బవాగును గాలించారు . అడుగులను గుర్తించారు. ఆహారం కోసం వాగూలో సంచరిస్తున్నట్లు తెలిపారు. పొదలమాటున ఉండిమాటువేయండం పులి వ్యవహారంగా ఉందన్నారు. భూపాలపెల్లి ఎఫ్ ఆర్ ఓ రాంమ్మూర్తి, మేడారం ఎఫ్ ఆర్ ఓ ఎల్లయ్య ను ప్రభాతవార్త మంగళ వారం వివరణ అడిగెను. పైవదంగా తెలిపారు.

**పులి వెల్లెవిధంగా చర్యలు..**

పెద్దపులి ఈ ఏరియాను వదిలివెల్లె విదంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందుకోసం వాగులవెంబడి,,అడవుల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో సూచికలు ,కటినట్లు తెలిపారు. మూడురోజులకు పులిబెడద వదిలేవిదంగా, అధికారులు చర్యలు చేట్టారు. ప్రజలు భయపడకుండా తగువిదమైన భద్రతాచర్యలు తీసుకవడం బాగుందంటున్నారు.

అదికారులకు తలమీదకు వచ్చినంత పనైందని అదికారులు అన్నారు. నాలుగూరోజుల పాటు నానా అవస్తలు పడ్డామని అన్నారు

**ఊపిరి పీల్చుకున్న ప్రజలు**

పెద్దపులి బయ్యక్కపేట అడవుల్లో సంచరిస్తుందని తెలవడంతో పలుగ్రామా ప్రజలు భయందోళనకు గురయ్యారు మూడురోజుల పాటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. పశువులను అడవికి మేతకు పంపవద్దని అటవీశాఖ అధికారులు తెలిపారు, ఈక్రామంలో పశువులను ఇండ్లలొనె కొట్టాల్లో మేతవేస్తూ ఉంచారు. చేసెదేమి లేక మంగళవారం మేతకు విడిచారు. పెద్దపులి కనిపించక పోవడంతో అడవిని విడిసి పోయిందని బావిస్తున్నారు.

## హనుమకొండ బస్టాండ్ లో అగ్ని ప్రమాద వారోత్సవాలు

**ఏప్రిల్ 15, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :**

ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోస్తావాల సందర్భంగా మంగళవారం ఆర్టీసీ హనుమకొండ బస్టాండ్ లో కాంగ్రెస్ భవన్ వద్ద అగ్నిప్రమాదం గురించి అవగాహన సదస్సు ను అగ్నిమాపక అధికారి ఎల్. దయాకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత ద్వారా స్టేషన్ అగ్నిమాపక అధికారి ఎల్. దయాకర్ ప్రయాణికులకు, బస్టాండ్ ఆవరణలో ఉన్న ఆర్టీసీ సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవ లసిన జాగ్రత్తలు, అగ్నిప్రమాద నివారణ చర్యలను ప్రజలకు తెలియ పరచడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఎల్. దయాకర్ స్టేషన్ అగ్నిమాపక అధికారి, వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్, ఆర్టీసీ ప్రయాణికులు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్టు

**వరంగల్ క్రైం ఏప్రిల్15 ప్రభాతవా**

హన్మకొండ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను హన్మకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టు కు సంబంధించిన వివరాలు సెంట్రల్ జోన్ డి.సి.పి షేక్ సలీమ వెల్లడించారు. నగరంలోని రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా హన్మకొండకు చెందిన కోటగిరి సాయి, 2023లో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జైలులో ములుగు జిల్లాకు చెందిన లావుడియా రవీందర్ పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని పరిచయం పెంచుకున్నాడు. అతనిపై గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు చేసి ఖమ్మం సెంట్రల్ జైలుకు తరలించారు. జైలులో హరి, కబీర్ సింగ్ పరిచయంతో సాయి ఫోన్ తీసుకుని నెంబర్ తీసుకున్నారు. తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉందని దీనిని పన్నెండు లక్షల విలువ ఉంటుందని నమ్మించాడు. పది రోజుల క్రితం ఈ నిందితులు 12 కిలోల ఎండు గంజాయిని కొంత అమ్మి, మిగతాది దాచారు. ఇంతకు ముందు టచ్ లో ఉన్న ఆశిష్ ఆయిల్ విక్రయించే క్రమంలో మంగళవారం పోలీసులకు పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ ఎస్, సతీష్, ఎస్సై పరుశరాములు సిబ్బందిని డిసిపి అభినందించారు.



# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

మండలంలోని నల్లగుంట గ్రామంలో గుడుంబా తయారు చేస్తుండటంతోపాటు విక్రయాలు జరుపుతున్నట్లు పక్కా సమాచారం మేరకు ములుగు ఎస్పీ శబరిష్ ఆదేశాలనుసారం మంగళవారం సాయంత్రం వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ తమ సిబ్బంది తో వెళ్లి నల్లగుంట గ్రామంలోని గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో నల్లగుంట గ్రామానికి చెందిన పోరిక బుజ్జి ఇంట్లో 100 లీటర్ల బెల్లం పానకం, 6 లీటర్ల గుడుంబా లభ్యం అయ్యింది. దీంతో బెల్లం పానకాన్ని పోలీసులు అక్కడే ధ్వంసం చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ అమ్మకాలు జరుపుతున్న పోరిక బుజ్జిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు జరపడంతో పాటు గుడుంబా తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. వెంకటాపూర్ మండలాన్ని గుడుంబా రహిత మండలంగా తీర్చిదిద్దాలని, అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు చేయడం, అమ్మకాలు జరపడం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.



# టప్పర్ డీ.. బాలుడు దుర్మరణం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

టిప్పర్ డీకొని బాలుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన మండలంలోని పుల్లయ్యబోడు గ్రామ సమీపంలో మంగళవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాని భూక్య వెంకన్న జ్యోతి, దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారన్నారు. కుమారుడు అనిల్(10) పాఠశాలకు వెళ్లివచ్చి వస్తువులు కొనేందుకు సమీపంలోని కిరాణం షాపుకు వెళ్లాడన్నారు. గూడూరు నెక్కొండ ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఇదే క్రమంలో టిప్పర్ వేగంగా వెళుతూ బాలుడిని డీకొట్టిందన్నారు. దీంతో తీవ్ర గాయాలైన బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడన్నారు.

**-డ్రైవర్‌ను చితకబాదిన బంధువులు....**

కాగా చిన్నారి బాలున్ని టిప్పర్ డ్రైవర్ పొట్టన పెట్టుకున్నాడని బాలుడి కుటుంబ సభ్యులు బంధువులు ఆవేశానికి లోనయ్యారు. ఈ క్రమంలో డ్రైవర్‌ను స్థానికులు చితకబాదారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ అస్వస్థతకు గురయ్యాడన్నారు. కాగా ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ రాజేష్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకున్నాడు. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఎస్ఐ డ్రైవర్‌ను తన వాహనంలో అంబులెన్స్ ఉన్న చోటికి తీసుకెళ్లి వెంటనే ఆసుపత్రికి తరళించాడు. కాగా అప్పటికే పాఠశాలకు వెళ్లివచ్చిన బాలుడు ఇలా రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా బాలుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

# పార్ట్ టైం అధ్యాపకుల చలో సెక్రటేరియట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 900మంది పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ల సాధనకు ఏప్రిల్ 17న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు తెలియజేశారు. కేయూ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వై రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 15 సంవత్సరాలకుపైగా పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్స్ స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించి అధ్యాపక నియామకాలలో ప్రాధాన్యత కల్పించిన తర్వాతనే అధ్యాపక నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 21 లో కూడా మార్పులు చేయటమే కాదు నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని కూడా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేసినారు. అధ్యాపక నియామకాలలో ప్రధాన అర్హత అయిన పిజిని పరిగణలోకి తీసుకుంటూ అత్యున్నత విద్యార్హత అయిన పి హెచ్ డి కి ఎక్కువ వెయిటేజ్ కల్పించాలని అభిప్రాయపడినారు. పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ పనిచేయటానికి పనికి వచ్చే పార్ట్ టైం అధ్యాపకులు అవకాశాలకు పనికిరారా అని ప్రశ్నించారు 15 సంవత్సరాల కు పైగా సేవలు అందిస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అభిప్రాయపడినారు. పార్ట్ టైం అధ్యాపకులు తమ డిమాండ్ల సాధనకై ఏప్రిల్ 17న నిర్వహించ తలపెట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పెద్ద ఎత్తున అధ్యాపకులు తరలిరావాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్ పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ సురేష్ డాక్టర్ రమేష్ డాక్టర్ రాజన్న డాక్టర్ శ్రీధర్ డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ వినోద డాక్టర్ సుజాత డాక్టర్ శంకర్ డాక్టర్ కిరణ్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ బిక్షపతి డాక్టర్ జ్యోత్స్న డాక్టర్ వాణిదేవి డాక్టర్ ప్రగతి డాక్టర్ నవీన్ డాక్టర్ మోనిక డాక్టర్ సద్గుణ డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# కేయూ వి.సి.కి నిరవధిక సమ్మె నోటీస్ ఇచ్చిన కాంట్రాక్ట్ అధ్యాపకులు

**- పరిపాలన పదవులకు రాజీనామా చేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు**

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

గత కొన్నిఏళ్లుగా చాలీచాలని వేతనాలతో యూనివర్సిటీలో విద్యా ప్రమాణాలను కాపాడుతున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల తమ న్యాయమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను తక్షణమే అమలు చేయాలని అనేకమార్లు అనేక ప్రభుత్వాలకు మొరపెట్టుకున్న సమస్య పరిష్కారం కాలేదని, గత వారం రోజులుగా అనేక నిరసనలు చేపట్టిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని దీన్ని నిరసిస్తూ స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా నేడు సమ్మె నోటీసును కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. కె. ప్రతాపరెడ్డి కి అందజేయడం జరిగింది. అంతేకాకుండా పలువురు అధ్యాపకులు ప్రభుత్వ వ్యవహార శైలిని నిరసిస్తూ తమ అడ్మినిస్ట్రేషన్ పదవులకు కూడా రాజీనామా చేయడం జరిగింది. అట్టి రాజనామా పత్రాలను రిజిస్ట్రార్,వీ.సీలకి అందజేయడం జరిగింది. అంతకుముందు కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద పెద్ద పెట్టున నినాదాలతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా.నిరంజన్, డా.శ్రీధర్ కుమార్ లోద్, డా.మాదాసి కనకయ్య, డా.జూల సత్య తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాన్ని అమలు చేయమని కోరుతున్న పట్టించుకోవడంలేదని గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలన్నీ గుర్తు చేసిన కనీస పట్టింపు లేకుండా పోతుందని, అందుకే రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెలోకి ఈనెల 19నుండి వెళ్లబోతున్నారని అన్నారు. అంతేకాకుండా 16, 17 తేదీలలో ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను తలపెట్టినామని ఈ మహాధర్నాకి రాష్ట్రంలో అన్ని రకాలరాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని, మా ఆవేదనను రాజకీయ పార్టీలకు నాయకులకు ఇప్పటికే నివేదించామని, ప్రభుత్వాన్ని తప్పుదారిని పట్టిస్తున్న ప్రభుత్వ అధికారులును పక్కకు పెట్టి మా సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపుతారని ఆశాభావం ఇంకా ఉందని, తప్పనిసరి పరిస్థితుల్లో మా ఆవేదనను ఆవిష్కృతం చేయడం కోసమే ఈ నిరవధిక సమ్మెకు వెళుతున్నామని, రేపు ఎల్లుండి జరగబోయే కార్యక్రమాల్ని విజయవంతం జరగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.సాదురాజేష్, డా.బి.సతీష్ డా.ఫిరోజ్ పాషా,డా. ఆశీర్వాదం, డా.సంకినేని వెంకన్న, డా.ఆరూరి సూర్యం, డాక్టర్ గడ్డం కృష్ణ, డా.టీ.నాగయ్య డా.సూర్యనారాయణ, డా.చంద్రశేఖర్, డా.రఘువర్ధన్ రెడ్డి, డా.వినీత,డా. శ్రీదేవి, డా.వీణ, డా.సునీత, డా.సుచరితపాల్, డా.సుజాత, డా.శ్రీలత,డా.సంగీత్ కుమార్,డా. భాగ్య డా.ఉషాకిరణ్,వాణిశ్రీ,డా. స్వామి, డా.సదాశివ, తూర్పాటి వెంకటేశు,సాహితీ, డా.చందులాల్, డా.సత్యనారాయణ, పాల్గొన్నారు.






# మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన సదస్సు

**ఒక వ్యక్తి వ్యసనం దేశ వినాశనానికి నాంది**

**ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్**

**మాదకద్రవ్య వినియోగంపై లోతైన అవగాహన కలిగి ఉండాలి**

**యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వేముల రమేష్**

*మహదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం పై యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ వేముల రమేష్ ఆధ్వర్యంలో పోస్టర్ మేకింగ్ మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. 1987 జూన్ 26 వ తేదీన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని అనుసరించి దేశంలోని యువత మత్తు



పదార్థాలు అయినటువంటి గంజాయి, వైట్ క్రిస్టల్, కో కైన్, సారాయి. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన పదార్థాలకు బానిసై తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, తద్వారా దేశ పురోగతి కుంటుపడుతుందన్నారు. ఒక వ్యక్తి వ్యసనం దేశ వినాశనానికి దారితీస్తుందని దానిని నిర్మూలించాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ పోరిక రాజు, డాక్టర్ ఈ. మాధవి, శాఖమూరి రవీందర్, డాక్టర్ టి. రజిత, జి.రమేష్, సిహెచ్ రాజేందర్, కే. మున్నయ్య, వంగపల్లి పరశురాములు, జి రవీందర్, జి మాధురి, సల్లం రమ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**దళిత మహిళ కోలా లక్ష్మి**

*కాళేశ్వరం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేదవాళ్ల కళ్ళల్లో ఆనందం నింపుతుందని కాళేశ్వరం గ్రామానికి చెందిన దళిత మహిళ కోల లక్ష్మి ॥ ఆనందం వ్యక్తం చేశారు గతంలో దుదిల్ల శ్రీధర్ బాబు మంత్రిగా ఉన్న సమయంలో పేదలకు 9 రకాల సరుకులు పంపిణీ చేశారని మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లు సన్నబియ్యం పంపిణీ చేస్తూ నిరుపేద కుటుంబాల కడుపులు నింపుతున్నారని తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దళిత నిరుపేదల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పాన్ సీడ్స్ వరి క్షేత్ర పరిశీలన

## అధిక పంటతో హర్షం వ్యక్తం చేసిన అన్నదాతలు

**పాల్గొన్న సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హర్ రావు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో రైతులు సాగు చేసిన పాన్ సీడ్స్ వారి సంకరజాతి వరి పంటలను మంగళవారం రైతులు మరియు కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సందర్శించిన వరి పంటను చూసి రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులకు కంపెనీ ప్రతినిధులు వరిలో పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ రైతు సోదరులు విత్తన ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా కంపెనీ ప్రతినిధులు రైతులకు నాణ్యమైన దిగుబడును ఇచ్చే విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. అధిక దిగుబడి సాధించిన రైతులను, నాణ్యమైన విత్తనాలను అందించి , అధిక దిగుబడి సాధించేలా కృషి చేసిన కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. రైతు సోదరులకు కంపనీ ప్రతినిధులు బహుమతులు అందజేయడం జరిగింది. కంపెనీ ఆర్ ఎం తరుణ్ రెడ్డి, ఆర్గనైజర్ కుమారస్వామి ,కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్,కోటేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన కామిడి లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి

*కాళేశ్వరం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నూతనంగా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన నగేష్ యాదవ్ ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మీ ॥ శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి సన్మానించారువారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్ కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రెవెల్లి మమత నాగరాజ్, మహాదేవపూర్ నాయకులు రవిచంద్ర పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**బిజెపి యువ నాయకుడు రాళ్లబండి ప్రశాంత్**

*మల్హర్ రావు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని కోమటికుంటలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు భారతీయ జనతా పార్టీ యువ నాయకులు రాళ్ళబండి ప్రశాంత్ మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా దాహం తీర్చే మజ్జిగ పంపిణీ సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈసందర్భంగా ప్రశాంత్ ను పలువురు అభినందించారు. బిజెపి మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, బిజెపి నాయకులు ఎస్.కె నిషాన్, అంగజాల రాకేష్, గాదెనవేణి రాజయ్య, మాశనవేణి శ్రీను పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అప్పగింత

*కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



కాటారం మండలంలో వివిధ ప్రదేశాలలో సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న ఆరుగురు బాధితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుక్కొని మంగళవారం వారికి కాటారం ఎస్సై అభినవ్, ఎస్సై 2 శ్రీనివాస్ అందజేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. గారెపల్లి గ్రామానికి చెందిన కీసరి నారాయణ, ఆత్కూరి వెంకటస్వామి, కొత్తపల్లి గ్రామానికి చెందిన హట్కర్ ధూమ్ సింగ్, హనుమకొండ అక్కంపేటకు చెందిన చెల్పూర్ శర్మ, మహాముత్తారం మండలం యామన్ పల్లికి చెందిన బౌత్ గణేష్, నస్తూర్ పల్లికి చెందిన లెంకల మహేష్ లకు చెందిన మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్ లను తిరిగి అందజేసిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలో ఫీడర్‌పై మరమ్మతులు నిర్వహిస్తున్నందున బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఎఈ విశ్వాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవి జంగేడు రూరల్ ఫీడర్‌పై మరమ్మతులు, చెట్ల కొమ్మలు తీయుటకు పుల్లూరిరామయ్యపల్లి, గంద్రపల్లి, మహబూబ్‌పల్లి, పిల్లోనిపల్లి, పెద్దకుంటపల్లి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

## ఐక్యంగా ఉంటేనే కార్మిక సమస్యలు పరిష్కారం

*భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త*



కార్మికులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించబడతాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేకంగా కమిటీ ఉండాలని, మైన్స్, ఏరియా వారిగా ఏర్పాటు చేసి మైనింగ్ స్టాఫ్‌ను బలోపేతం చేయాలని అన్నారు. ఈనెల 20న పట్టణంలోని కోమురయ్య భవన్‌లో సాయంత్రం 5 గంటలకు మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశంను నిర్వహిస్తున్నందున పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీలు ఆసీఫ్‌పాష, సుధాకర్‌రెడ్డి, ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ తోట రాంచందర్, పి నారాయణమూర్తి, అఖిల్, శ్రీకాంత్‌రెడ్డి, తుమ్మలపల్లి శ్రీనివాస్, సుధాకర్, యాదగిరి, ఎలగందుల శంకర్, కరుణాకర్, సంగీత, సోని తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ..

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎన్నికల పరిశీలకులు, డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబుసమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా చిలువేరు అశోక్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, దేవేంద్ర, తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శులు వీరేశం, బుజ్జా నాయక్, వీరన్న, ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ గా సుదర్శనం, జయ, ఆడిట్ కమిటీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర ప్రకటనలో తెలిపారు.







# అంబేద్కర్ రాజ్యాంగం వలననే తెలంగాణ సాధించాం

**ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*ఏప్రిల్ 15, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్ర సాధనలో అంబేద్కర్ పాత్ర అమోఘమైనది, ఆయన రచించిన రాజ్యాంగం వలననే ఈరోజు తెలంగాణ రాష్ట్రం సాధించామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. హనుమకొండ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో 134వ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పర్యవేక్షణలో అధికారికంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి. విజయభాను మాట్లాడుతూ ప్రపంచ నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. మన దేశంలో ఈరోజు స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నామంటే వారు రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు నడపడం వల్లే స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చిన్న రాష్ట్రాలు దేశ అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన రచించిన రాజ్యాంగ వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధించామని అన్నారు. సమాజంలో కుల మతాల మధ్య అసమానతలు తొలగి అందరూ ఐక్యంగా కులమాతాల కు అతీతంగా కలిసిమెలిసి ఉంటున్నారంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమేనని అన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాగమే కారణం అని అన్నారు. ఆర్టీసీ పరంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ్మ పథకం చిత్తశుద్ధితో ఆర్టీసీ కార్మికులు అమలు చేస్తున్నారని ఈ రోజున ఆర్టీసీ లాభాల బాటలో నడవడానికి కారణం మహాలక్ష్మి ్మ పథకమేనని అన్నారు. రాబోయే కాలంలో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, వరంగల్ వన్, వరంగల్ టూ డిపో మేనేజర్లు అర్పిత, జ్యోత్స్న, పివో సెక్షన్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఎం ఎఫ్ అమల, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ ఏపీ కుమార్, సెక్యూరిటీ ఎస్సై నయీమ్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. శేఖర్, జోనల్ నాయకుడు బట్టు స్వామి, రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు జి. దేవేందర్, కె. నాగయ్య, రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎల్. ఎస్. కుమార్, చైర్మన్ యు. ఆర్. కృష్ణ, ట్రెజరర్ గ్రేస్ వీరా, పి. రాములు, ఆర్కే స్వామి, మూడ్ రమేష్, సీతారాములు బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గయ్య, జోనల్ కార్యదర్శి చొల్లేటి కిరణ్, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎమ్మెస్ రావు, రీజనల్ కార్యదర్శి ఎం సాంబయ్య లతోపాటు వివిధ డిపో నుంచి వచ్చిన కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్థిక సహాయంతో బస్టాండ్లో స్వీపింగ్ చేసే 17 మంది మహిళలకు చీరలు, ఇద్దరు పురుషులకు బట్టలు, బస్టాండ్ ప్రయాణికులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కూడా అంబేద్కర్ జయంతి మరియు రీజినల్ మేనేజర్ డి. విజయభాను పుట్టినరోజు సందర్భంగా కేక్ ను రీజినల్ మేనేజర్ డి. విజయభాను ద్వారా కట్ చేపించి కేక్ ను అందరికీ పంచడం జరిగింది.



# జనావాసాల్లో బెల్టు షాపులు!!

**బెల్ట్ షాపులతో బజారున పడుతున్న బతుకులు!!**

**ఉదయం 3 గంటల నుంచి మద్యం విక్రయం!!**

**పనిచేసే చోట ప్రమాదాలకు గురవుతున్న కార్మికులు!!**

**నిమ్మకు నీరెత్తినట్టు అధికారుల తీరు**

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో జనావాసాల మధ్య విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. రోజంతా పనిచేసి సంపాదించిన కూలీ డబ్బులు మద్యం తాగేందుకు కార్మికులు ఖర్చుపెడుతూ అప్పుల పాలవుతున్నారని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి పగలూ తేడా లేకుండా.. కొంతమంది రాత్రి, పగలూ తేడా లేకుండా మద్యం తాగుతూ కూలీ పనులకు కూడా వెళ్లడం లేదు. బెల్ట్ షాపులో ఎక్కువ శాతం తక్కువ ధర కలిగిన లిక్కరను వయస్సుతో సంబంధం లేకుండా విక్రయిస్తారు. దీన్ని తాగిన చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. లైసెన్స్ కలిగిన మద్యం షాపులో అమ్మకం ధరల కంటే దాదాపు రూ.40 నుంచి రూ.50 ఎక్కువ ధర వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి, మరుసటి రోజు నుంచే విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.జాతీయ సెలవు దినాల్లోనూ విక్రయాలు..జాతీయ సెలవు దినాలైన గాంధీ జయంతి, ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డేతో పాటు సాధారణ ఎన్నికలు, స్థానిక ఎన్నికలు నిర్వహించేటప్పుడు ప్రభుత్వం రెండ్రోజులు లైసెన్స్ ఉన్న వైన్ షాపుల మూసివేతకు ఆదేశాలు ఇస్తారు. ఇలాంటి రోజుల్లోనే బెల్టు షాపులు 24 గంటలు తెరిచి అమ్మకాలు ఉంచి మద్యం ఏరులై పారిస్తారు. బస్టాండ్ వెనుక, కుంకుమేశ్వర ఆలయం, రాంనగర్ , దళిత వాడమొదలైన ప్రాంతాలు ఉన్నాయి.రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు..ప్రభుత్వ లైసెన్స్ గల వైన్ షాపులు, బార్లు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 10కు మూసి వేస్తారు. ఆ సమయంలోనే ఉదయం వైన్షాపులు తెరవని సమయాల్లో వేకువజామున ఉదయం 2 గంటల నుంచి 11 గంటల వరకు ఈ బెల్టు షాపుల్లో మద్యం సేవించి చాలామంది భవన నిర్మాణ కార్మికులు ఉదయం పూట మద్యం తాగి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి.పట్టించుకోని అధికారులు.. ఈ బెల్టు షాపులపై ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం మద్యం అమ్మకాల టార్గెట్ పూర్తి కావాలంటే బెల్టు షాపులు ఉండాల్సిందే అన్నట్లుగా వాటి జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలున్నాయి. దీనిపై ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని బెల్ట్ షాపుల నిర్వహణను అరికట్టాలని బాధిత కుటుంబాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నాయి.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉంది

**మున్సిపల్ మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ**

*రకాల ఏప్రిల్ 15 (ప్రభాత వార్త)*

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి పౌరుడిపై ఉందని పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోద అనిత రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఏఐసీసీ మరియు టీపీసీసీ సూచనల మేరకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని 18, 20వ వార్డుల్లో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్రను ప్రారంభించి యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ భారత రాజ్యాంగ రక్షణకై కంకణ బద్ధులై గాంధీ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్ అలీ, బండి శ్రీధర్,చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి,దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, మడికొండ సంపత్ కుమార్, మార్క రఘుపతి గౌడ్, ఒంటేరు రామ్మూర్తి, పాలకుర్తి శ్రీనివాస్,లక్కం వసంత శంకర్,దావు పరమేశ్వర్, గూడెల్లి సదన్ కుమార్, పబ్బ శ్రీనివాస్, గోవింద శ్రీనివాస్,మునిగంటి విష్ణువర్ధన్, గోవిందు సురేష్,పోరండ్ల వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,బొచ్చు కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# గులాబి జెండా తెలంగాణ ప్రజలకు అండా..!

**చలో వరంగల్ కార్యక్రమం లో భాగంగా బైక్ ర్యాలీ..!!**

**అబద్ధపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.**

*శాయంపేట, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త)*

గులాబి జెండా తెలంగాణ ప్రజలకు అండా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈనెల 27న వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను ఆ పార్టీ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని తరహాపూర్ గ్రామం నుండి మంగళవారం బైకురాలని ఈ ర్యాలీలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీ ఈనెల 27 నాటికి 25 ఏళ్లు కానున్న తరుణంలో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రజతోత్సవ సభ



జరుగుతున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన నడుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అబద్ధపు వాగ్దానాలతో గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ 16 నెలల కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంను బంగారు తెలంగాణగా తీర్చి దిద్దాడని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ కాపీ కొట్టి ఏ ఒక్క స్కీమును అమలు చేయకపోవడం ఆ పార్టీ విఫలమైందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మండలంలో రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు పేద ఎత్తున హాజరై రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ పాలనపై రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, తిరుపతిరెడ్డి , వంగాల నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, దైనంపల్లి సుమన్, గడిపి విజయ్, గంట శ్యాంసుందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

**గన్నారం నుండి తిరుమలాయపల్లి వరకు పాదయాత్ర**

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 15*

రాయపర్తిమండలం లోని గన్నారం, తేట్టేకుంట తండా, మరియు తిరుమలయాపల్లి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర విజయవంతంగా సాగినది.. మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ, పీసీసీ, జిల్లా కాంగ్రెస్ మరియు లీలితి శ్రీమతి యశస్విని రెడ్డి గారల ఆదేశాలతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ హమ్యానాయక్,కృష్ణారెడ్డి తిలీది వైస్ చైర్మన్,చిర్ర మల్లయ్య శీది సెల్,మచ్చ కుమారస్వామి తీది సెల్,ట్టీ అఫ్రోజ్ మైనారిటీ సెల్,గ్రామ అధ్యక్షులు శ్రీ నరోత్తమ్ రెడ్డి, ఎల్లేష్ నాయకులు గబ్బుట బాబు కోటేశ్వర్, మాచర్ల ప్రభాకర్,రా జయ్య, నయీమ్, శ్రీమతి వనజారాణి,ఉల్లెంగుల నర్సయ్య, కృష్ణ మాచార్యులు,గోవర్ధన్ రెడ్డి, గిరిగాని రాజు, గుగులోత్ శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర ను విజయవంతం చేసినందుకు అభినందనలు. మహమ్మద్ అక్సర్ మండల్ కోఆర్డినేటర్ అభినందనలు తెలియజేశారు.



# మే 14న మిస్ వరల్డ్ టీం రాక

**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
**సమన్వయంతో విజయవంతం చేయాలి.**
**ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనన్ను పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేట లోని



రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయ వంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాది కారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# క్రాప్ ఇన్సూరెన్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్**



**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** : క్రాప్ ఇన్సూరెన్స్ చేసి పంట నష్ట పోయిన రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ తెలిపారు.ములుగు జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్నటు వంటి వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయినటువంటి రైతు సోదరులు పంట రుణం తీసుకున్న పుడు కానీ లేదా తరువాత కానీ క్రాప్ ఇన్సూరెన్స్ చేసినట్లయితే వారు వెంటనే సంబంధిత బ్యాంకులో కానీ లేదా మీరు ఇన్సూరెన్స్ చేసినటువంటి కంపెనీ వారికి తెలియ జేసినట్లయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు తమ పంట పొలాలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతు సోదరులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి నష్టపరిహారంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా వచ్చే అవకాశం ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించి సదరు ఇన్సూరెన్స్ కంపెనీ లను సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ గా పోలురాజు జేఏసీ కన్వీనర్ గా ఎం. సంపత్ రావు



*ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ యాక్షన్ స్టీరింగ్ కమిటీ సమావేశం ఈరోజు ములుగు జిల్లాలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీఎస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలు రాజు . అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 206 ఉద్యోగ సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల మరియు పెన్షనర్ల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు మరియు రాష్ట్రస్థాయి జేఏసీ సూచనల మేరకు ఈరోజు ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ములుగు జిల్లా నూతన జేఏసీ చైర్మన్ గా పోలురాజు గారిని మరియు కన్వీనర్ గా శ్రీ ఎం. సంపత్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కో కన్వీనర్ గా వేమ్ యాకూబ్ రెడ్డి, డిప్యూటీ కన్వీనర్లుగా కే. జీవన్ కుమార్ ఏ.రవికాంత్, ఏం చైతన్య, కో చైర్మన్లుగా జీ. సమ్మారావు, ఎస్ సతీష్ కుమార్, జి రమేష్. పి నాగరాజు, ఎండి సర్వర్ అహ్మద్, జి ఆదిరెడ్డి, కే లక్ష్మయ్య, సారయ్య, బి యశ్వంత్, వైస్ చైర్మన్లుగా శ్రవణ్, సురేందర్, సిహెచ్ శ్రీనివాస్, ఆర్ రామకృష్ణ, ఫైనాన్స్ సెక్రటరీగా ఏ కుమారస్వామి, పబ్లిసిటీ సెక్రటరీగా రఫిక్, సెక్రటరీలుగా, పి రవి వి రాజేందర్, ఎండి మక్బూల్ పాషా, డాక్టర్ అనిల్ కుమార్, కె.రవీందర్, హట్కర్ సమ్మయ్య, శ్రీరంగం, ఏ మధుసూదన్, ఆర్ నరేందర్, ఎం రవి, కే వాసుదేవా రెడ్డి, పి రామన్న, ఎం అనిల్ కుమార్, జి శ్రీనివాస్, పి. ఉప్ప స్వామి, పి బిక్షపతి, టి దిలీప్ కుమార్, ఎండి రబ్బానీ భాష మొదలవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అన్ని రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేసే విధంగా జేఏసీ పక్షాన పోరాడుతానని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 13 న్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న 206 సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు, ఉద్యోగులకు కావలసినటువంటి యాభై శాతం ఫిట్మెంట్ తో పాటు 57 సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా జేఏసీ భాగస్వామ్య సంఘాలు సిద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జేఏసీ భాగస్వామ్య పక్షాలు అందరూ జేఏసీ ఐక్యత కొరకు పనిచేయాలని ప్రతిజ్ఞ చేసి నూతనంగా ఎన్నికైన జేఏసీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మున్సిపల్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని**

*పరకాల ఏప్రిల్ 15 (ప్రభాత వార్త)*



ఈ నెల ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పరకాల మున్సిపల్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఉద్యమ పార్టీగా మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందన్నారు. ఏడాదిన్నర రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో అందరి కష్టాలు తెలుసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్ముతున్నారన్నారు. సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందన్నారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి 25 వేల మంది తరలిరానున్నట్లు తెలిపారు. పరకాలలో వార్డుల వారీగా ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,మహిళా నాయకులు, అన్ని కమిటీల అధ్యక్షులు, యూత్ నాయకులు,సోషల్ మీడియా వారియర్స్ రజతోత్సవ సభకు తరలివెల్లి విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# నిర్లక్ష్యపు నీడలో మేడారం క్యూలైన్ల పనులు,,!!

**పనులను పరిశీలించిన పంచా యతీరాజ్ అధికారులు.**
**పనులను ప్రారంభించకుండా ఇదిగో, అదిగో అని కాలయాపన**
**నిధులు మంజూరిచేసిన నిర్లక్షమేనా?**

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 15)** క్యూలైన్ల పనులను నిర్లక్షం చేస్తున్నారు. పనులు పర్మినెంటుగా చేసెందుకు ప్రభుత్వం రూ 3. 8 కోట్లను దేవాదాయ శాఖద్వార మంజూరిచేసింది. ఈనిదులుమంజూరై రెండునెలలు కావస్తుంది. కాని సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పనులు చేపట్టుటకు వెనుకంజ వేస్తున్నారనే ఆరోపనలు వస్తున్నాయి. క్యూలైన్ల పైన గతంలో తడికేలు వేసేది. కాని శాశ్వతంగా ఏర్పాటుచేసె పనులైనందున తడికెలకు బదులుగా రేకులను వేయాలని సూచించారు. రెండునెలల కింద కలెక్టర్ పరిశీలించి నప్పుడు కంట్రాక్టర్, పి ఆర్ శాఖ అదికారులు, దేవాదాయ అధికారులు సైతం ఉన్నారు. వారంలోగా పనులు తొందరగా ప్రారంభించమని కలెక్టర్ ఆదేశించారు. కాని కాంట్రాక్టర్ మాత్రం ఇదిగో,అదిగో అని కాలయాపన చేస్తున్నారు . రూ 3.,8 కోట్లు మంజూరిచేసి ఆరునెలలు అవుతుందని అంటున్నారు. వర్షాలు ప్రారంభం అయితెమాత్రం పనులు ముందుకు సాగవని అంటున్నారు. పనులుచేపట్టడంలో కాంట్రాక్టర్ తిరకాసు పెట్టడంలో అంతర్యం ఏమిటో తెలియడం లేదని అధికారులు అంటున్నారు .మేడారంలో శాశ్వతంగా చేపట్టెపనులు ఈవిదంగా ప్రారంభంలోనే చేస్తెచేసెపనులు ఇంకేవిధంగా ఉంటుందో అంటున్నారు. మేడారంలోని క్యూలైన్లకు మోక్షంకలిగింది. క్యూలైన్లను పర్మినెంట్ గా నిర్మించుటకు ప్రభుత్వం నిదులను మంజూరిచేసింది. క్యూలైన్లకు పైన తడికెలు ఏర్పాటుచేసేది. ప్రతిరెండెండ్లకొక సారిజరిగే మహజాతర, అనంతరం నిర్వహించే మినిమేడారంకు వస్తున్నలక్షలాది మందిభక్తులు ఈ క్యూలైన్లలో ద్వారగద్దెలను సందర్శిస్తారు. భక్తులకు నీడకోసం గతంలో మేదరితడికెలను కట్టించేది. ప్రతీసారి లక్షలాది రూపాయలను ఖర్చుచేస్తూ, ఈతడికెలను ఏర్పాటుచేయించేది. ఈపనులె ఎండోమెంట్ శాఖ ద్వార ఈతడికెలను కట్టించేది. తాత్కాలిక పనులతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పూజారుల కోరికమేరకు శాశ్వతంగా పనులు ఉండాలని రేకులను కట్టించాని నిచ్చయించారు. ఈక్రమంలో ఇనుపరేకులను కట్టించుటకు పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ సలహామేరకు ప్రభుత్వం రూ 3, 8 కోట్లను మంజూరిచేసిందని దేవాదాయ శాఖ ఈ ఓ రాజేందర్ తెలిపారు. పనులుచేపట్టెందుకు ఈశాఖ అధికారులు, దేవాదాయ అధికారులు, పూజారు లు క్యూలైన్లను సందర్శించి పరిశీలించినట్లు పి ఆర్ ,, డీ ఈఈదర్మెందర్ తెలిపారు. పనులు ఇప్పటికే ఆలస్యం అయిందన్నారు. నేడు మంగళవారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, ఇప్పుడు కూడపనులు ఆలస్యం అయితె ఇంతేసంగతులుగా నిలిచిపోనున్నాయి.శాశ్వతంగా నిర్మిస్తె ఇబ్బందులు ఉండవని కలెక్టర్ దివాకర్ టి ఎస్ సూచనలతో ఇంజనీరింగ్ చీఫ్ ఆలోచన ప్రకారంగా పనులు చేస్తున్నారని తెలిపారు. వర్షాకాలం రాకముందే పనులు పూర్తిచేయలనేది అందరి ఆలోచన గా ఉందన్నారు.



# జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మంగళవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దేశ స్వతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన, మండల ఇన్చార్జ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేగ కళ్యాణి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మండలంలోని కర్లపల్లి, లక్ష్మీపురం, బాలాజీనగర్ గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి, వారు చేసిన త్యాగాల వలనే మనకు స్వాతంత్రం సిద్ధించింది అని, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం అవతరించిందని, వారి విధానాలతో దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భముగా బైరెడ్డి భగవాన్ రెడ్డి, రేగ కళ్యాణి మాట్లాడుతూ, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని, కాంగ్రెస్



పార్టీ కేవలం దేశానికి స్వాతంత్రం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు. అలాగే బాపు గాంధీజీ భారత దేశానికి స్వాతంత్రం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వాతంత్రం వచ్చేదాకా పోరాటం చేశాడని, అలాగే స్వాతంత్రం వచ్చాక భారతదేశానికి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి, అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కి రాజ్యంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యంగాన్ని నిర్మించే స్వేచ్ఛను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని అన్నారు. అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. అలాగే తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని, అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకోబిలోకి వెళ్ళిందని, రాష్ట్రంలో ఉద్యాగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య పరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యగాలు ఇచ్చి యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే ప్రతి పథకం పేదల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకులతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని అన్నారు. అలాగే ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, పులిగుజ్జు వెంకన్న, కనతల నాగేందర్, పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మాజీ మంత్రి అజ్మీర చందులాల్ వర్ధంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల కేంద్రంలో మంగళవారం మాజీ మంత్రి అజ్మీర చందులాల్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చందులాల్ అభిమానుల, కార్యకర్తలు మధ్యలో వారికి నివాళులు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ, ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత చందులాల్ అన్నారు. ఆర్డీవో ఆఫీసును మొదలుకొని పేదవాని గుడిసె వరకు అభివృద్ధి విషయంలో కుల మత వర్గ భేదాలు లేకుండా ప్రతి ఇంటికి తన గుర్తుండేలాగున ఎమ్మెల్యేగా మంత్రిగా వారు పని చేశారని, ఎంపీగా ట్రైకార్ చైర్మన్ గా సేవలందించారని, వారి కొనియాడారు .2018 ఎలక్షన్లో ప్రజల తీర్పును శిరసా వహించి ప్రజలకు సేవ చేయడం లక్ష్యంగా ముందుండి రామప్ప ప్రాంతంలో గోదావరి జలాలు నింపి రైతులను పక్షాన పని చేశారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. 2018 లో ఓటమి చెందినప్పటికీ ములుగు జిల్లాను సాధించడంలో ఒప్పించడంలో ప్రజల కోరికను మనోభావాలను అధిష్టానానికి తెలిపి, మరి ప్రజల కోరిక నెరవేర్చడంలో ముందుండి నడిపించిచారు.




టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నేతలు ముందుకు సాగి ప్రజల మధ్యలో ఉండు ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు అధికారపక్షం పైన మనము ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, రష్మి, హనుమం పాడియా, మల్లేష్, తాటికొండ శ్రీనివాస్, చుక్క గట్టయ్య, గాంధర్ల సాంబయ్య, బత్తుల రాణి, కంపాటి కృష్ణారావు, బండి రాజశేఖర్, తిరుపతి, కృష్ణారెడ్డి, మాను నాయక్, బాలాజీ, కొండే రమేష్, ఇంద్రారెడ్డి, ప్రకాశ్ రెడ్డి, రవి, దరిపెల్లి లక్ష్మయ్య, గట్టు ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# వడగండ్ల వర్షం నుంచి తేరుకోని కాటాపురం

**చాలా ఎకరాల్లోనేల వాలిన వరి పంట, రాలినవడ్లు అధికారుల తు ,తు మంత్రంగా చూసి వెల్లడం, లబో, దిబోమని ఆందోళనలో రైతన్నలు**



**తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రీల్ 15)** రెండురోజులుగా మండలంలో కురుస్తున్న ఆకాలవర్షానికి కాటాపురం ,తోపాటు పరిదిలోని గ్రామాలలో వరిపంటనేలవాలిందని రైతులు లబో, దిబోమని అంటున్నారు. రాళ్లవర్షం కురువడంతో చేతికొచ్చి వరివేలవాలింది. వరిదాన్యం పోలంలో కింద రాలింది. వర్షంనీల్లలో తడిసిముద్దయినాయని అన్నారు. కాటాపురంలో బెస్తగుంపులో సాజీత్ ఖాన్, రామెల్లచిన్నలాలయ్య, గుండెబోయిన రవి, గౌడకాలనీలో రంగుసదయ్య, పెరకవాడలో మేడిశెట్టి సాంబయ్య, బొడ్రాయి గుంపులో మేడిశెట్టిపుల్లయ్య, క్రాస్ రోడ్ లో తోటశోభన్, ఎస్సీ కాలనీలో పుల్లూరిసమ్మాలు, పాబస్టాండులో మహిపతిశీను, మేడిశెట్టి ఆనందం, పల్నాటి రాంమ్మూర్తి, పల్నాటి మల్లయ్య, ఈవిదంగా పంట పోయింది, దాన్యంకూడ పొలంలో రాలిందని ఆవేదన వ్యాక్తంచేశారు. వడగండ్లవాన కడగండ్లను మిగిల్చించదన్నారు. ఆదివారం కురిసిన ఆకాలవర్షం కొంపముంచిందని కన్నీటిపర్యంతం అయ్యారు. వడగండ్లవాన కురిసింది. రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఒక్కొక్కరు రబీసాగులో రెండు ,మూడు, నాలుగు, అయిదు ఎకరాలు సన్నదాన్యం సాగుచేశామని తెలిపారు. ఎకరానికి అయిదు వేలనుంచి ఇరువైవేల దాక పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. పంటనేలపాలై కోతకోయక పోతె సాగుచేసిన దానిలో సగానికి పైగా దాన్యం పాడైపోయిందన్నారు. వర్షం కురిసి 24 గంటలు దాటింది. పంటనష్టాన్ని పరశీలించుటకు అదికారులు పచ్చి తు తు మంత్రంగా చూసివేల్లారని, వారికిన్ని నిదర్సనంగా ఉందంటున్నారు. తహశీల్దార్ ,ఎంపిడి ఓ ,ఏ ఓ గాని ఇంతవరకు గ్రామాలకు రాలేదని ఆరోపిస్తున్నారు.

# ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చెయ్యాలి

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**ప్రభాత వార్త వాజేడు** ఆదివాసీల పట్టా భూముల్లో వలస గిరిజనేతరులు స్థానిక చెరుకూరు గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తూ ఉంటే పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి ఆరోపించారు. మంగళవారం వాజేడు మండల ఎంపీడిఓ విజయ ని, డిప్యూటీ తహసీల్దార్ ఎస్ సత్యనారాయణ ని తమ కార్యాలయాల్లో కలిసి షెడ్యూల్ చట్టాలను అమలు చేయాలనీ మెమోరాండం అంద జేయడం జరిగింది. చెరుకూరు జి రెవిన్యూ గ్రామం లోని సర్వే నెంబర్ 106/3లోని కోరం చంద్రక్క చెందిన రెండు గుంటల పట్టా భూమిని వలస గిరిజనేతరుడు ఆక్రమించి షెడ్ నిర్మాణం చేస్తూ ఉన్నాడని ఎంపీడీఓ విజయకు ఫిర్యాదు చేసి నాలుగు నెలలు గడిసిందని అన్నారు. కానీ ఎటువంటి నియంత్రణ చర్యలు ఎందుకు చేపట్టలేదని ఎంపీడీఓ ని నర్సింహా మూర్తి నిలదీశారు. చెరుకూరు గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా వలస గిరిజనేతరుడు నిర్మాణం చేస్తూ ఉన్నాడని సంబంధిత పంచాయతీ కార్యదర్శికి, ఎంపీపీఓ కు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించు కోవడం లేదని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నర్సింహా మూర్తి ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్తే ఎంపీడీఓ విజయ దాటవేత ధోరణి అవ లంభిస్తోందని ఆయన ఆరో పించారు. షెడ్యూల్ చట్టాలను అమలు చేయడం నా బాధ్యత కాదని ఎంపీడిఓ చెప్పడం అమానుషం అన్నారు. షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించే అధికారం ఎంపీడీఓ కి ఉందా అని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రాంతం లో పేసా చట్టాన్ని గ్రామపంచాయతీ అధి కారులు అమలు చేయక పోవడం కారణంగానే వలస గిరిజనేతరుల చేత ఏజెన్సీ ప్రాంతం నిండి పోతోందని మండిపడ్డారు. ఇప్పటికే షెడ్యూల్ చట్టాల ఉనికికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. అను మతులు లేని అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ అధికారులు యుజర్ చార్జెస్ పేరుతో ఇంటి పన్ను కట్టించు కోవడం చట్ట వ్యతిరేఖ చర్య అన్నారు. అందుకు పంచాయతీ అధికారులు శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు. కోరం చంద్రక్క పట్టా భూమిలో జరిగిన అక్రమ నిర్మాణానికి పంచాయతీ అధికారుల మద్దతు ఉందన్నారు. నాలుగు నెలల నుండి సంబంధిత ఆదివాసీలు గ్రామపంచాయతీ అధికారులకు కి ఫిర్యాదు చేస్తే నిలుపుదల చేయక పోవడం లో ఆంతర్యం ఏమిటన్నారు. చెరుకూరు గ్రామంలో మరొక వలస గిరిజనేతరుడు ప్రధాన రోడ్డు ప్రక్కన అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే మండల పంచాయతీ అధికారి మోనంగా ఎందుకు ఉన్నాడని మండి పడ్డారు. అక్రమ నిర్మాణాల పైన నేటివరకు ఎల్ టి ఆర్ కేసులు పెట్టక పోవడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రస్తుతం పని చేస్తున్న రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు వలస గిరిజనేతరుల చేతుల్లో కీలుబొమ్మలు గా మారినరాని అన్నారు. వీరి కారణంగా స్థానిక ఆదివాసీ, ఆదివాసీ ఏతర ప్రజల అభివృద్ధి కుంటుపడుతోందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వాజేడు మండలం లోని రెవిన్యూ, మండల పరిషత్ అధికారులను బదిలీ చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. సస్పెండ్ అయిన అధికారులను పనిష్మెంట్ పేరుతో ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ చేసి ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. పని చేసే అధికారులను ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ చేయాలనీ కలెక్టర్ దివాకరా టి ఎస్ ని కోరినారు. మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్, కోరం యుగంధర్, మనోజ్, శివలక్ష్మి పాల్గొన్నారు...



### కాళేశ్వరం సరస్వతి పుష్కరాల యాప్, వెబ్ పోర్టల్ ప్రారంభించిన

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## పాల్గొన్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

*కాళేశ్వరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

2025 మే 15 నుండి 26 వరకు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరగనున్న ఖిసరస్వతీ పుష్కరాలఖి కోసం, అందుకు సంబంధించిన ఏర్పాట్లు వివరాలు భక్తులకి సమగ్రంగా తెలిపేందుకు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, ప్రరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హైదరాబాదులోని డా బియా ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ లో ప్రారంభించారు. పుష్కరాలకి వచ్చే భక్తులు, యాత్రికులకు సౌకర్యాలు వివరాలు తెలిపేందుకు వీటిని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక పరిషత్ అడ్వైజర్ గోవింద హరి, ఆలయ ఈవో మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఖిసరస్వతీ పుష్కరాలుఖి పండుగకు 35 కోట్ల వ్యయంతో స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు మంత్రి శ్రీధర్ బాబు తెలి పారు. . తమ ప్రభుత్వ హయాంలో గతంలో సరస్వతి పుష్కరాలు నిర్వహించామని, ఇప్పుడు కూడా ఆ అవకాశం మాకు రావడం ఆ భగవంతుడి ఆశీస్సులున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...తమ ప్రభుత్వం దేవాలయాల విషయంలో చాలా క్రీయాశీలకంగా పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దేవాదాయ శాఖ సంబంధిత వ్యవహారాలను పూర్తిగా నిరక్ష ్యెం వహించిందన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయ్యాక పలు అంశాలను, ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు తెలిపారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కళ్యాణం, భద్రాచలం కళ్యాణం తదితర అన్నీ.కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా




చేసినట్టు వివరించారు. యాదగిరి టెంపుల్ కు పాలక మండలికి చట్ట సవరణ చేపట్టినట్టు చెప్పారు. అయితే, ఈ సరస్వతీ పుష్కరాలకు రోజుకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్టు వివరించారు. 17 అడుగుల రాతి సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చలువ పందిళ్ళ, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వెబ్ సైట్, యాప్ ద్వారా భక్తులకు అన్ని సౌకర్యాలు వివరాలు ఉంటాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తదుపరి మహిళలకు ఉచిత బస్ పథకం ద్వారా మహిళలు దేవాదాయాలు దర్శించుకుంటున్నారని తద్వారా ఈ శాఖకు ఆదాయం సమకూఋతున్నట్లు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తున దేవాలయాలకు వస్తున్నారని అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.

ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షి ణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగాప్రవహిస్తుందని, పవిత్ర సరస్వతీ పుష్కరస్థానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోవునని భక్తుల ప్రగాడ విశ్వాసమని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహించుచున్నందున కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో గతంలో తేది 30.05.2013 నుండి 10.06.2013 వరకు సరస్వతి పుష్కరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే నెల 15 వ తేది నుండి 26 వరకు "12" రోజులు సరస్వతి నది పుష్కరాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి పుష్కర స్నానం చేయనున్నారని, పుష్కర ప్రారంభం మే 15 రోజున శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుండి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారని అన్నారు. మూడవ రోజు మే 17 న తుని తపోవనం పీఠాదిపతి శ్రీ శ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి గారు మే18, పుష్పగిరి పీఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి వారు, మే 19 న నాసిక్ త్రయంబకేశ్వర్ శ్రీ శ్రీ శ్రీ మహామండలేశ్వర్ ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్ గారు మరియు మే 23 న హంపి విరుపాక్ష పీఠాదిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి గారు పుష్కర స్నానం ఆచరిస్తారు. !! సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేల నుడి లక్ష వరకు భక్తులు వచ్చి పుష్కర స్నానం చేసి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్ల దర్శనం చేసుకుంటారని అంచనా వేసి తెలంగాణ ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినది.!!పుష్కరాల నిధులతో ప్రస్తుతం ఉన్న ఘాట్ యొక్క వెడెల్పు పెంచుతూ అధునాతనంగా అన్ని సౌకర్యాలతో నూతన ఘాట్ నిర్మాణం చేసి దానిని సరస్వతి ఘాట్ గా నామకరణం చేయుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.!! సరస్వతి పుష్కర ఘాట్ పైన 17 అడుగుల ఏకశిల సరస్వతి అమ్మవారి రాతి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే రెండు ఘాట్ల వద్ద స్వాగత తోరణంల నిర్మాణం కూడా జరుగుతుంది.!! పుష్కరాలకు వచ్చే భక్తుల వసతి కొరకు దేవస్థానం వద్ద 100 రూముల వసతి గృహం, డార్మేటరి భవనం, నూతనముగా అందుబాటులోనికి తీసుకొనిరావడం జరిగింది. అంతేకాకుండా ఘాట్ వద్ద 100 గదులతో కూడిన టెంట్ సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది.!!భక్తుల స్నానాల కొరకు షవర్లు ఏర్పాటు, దుస్తులు మార్చుకొనే గదులు, వేసవి కావడముతో దేవాలయం చుట్టూ మరియు ఘాట్ల వద్ద చలువ పందిర్లు, వీబీళీళి వాటర్ ట్యాంకులు నిర్మించి త్రాగు నీటి ఏర్పాటు, దేవాలయం చుట్టూ సి.సి. రోడ్ల నిర్మాణం, పిండ ప్రధాన మండపం, శాశ్వత మారుగుదొడ్లు, స్నానం గదుల నిర్మాణం తదితర పనులు చేపట్టడం జరిగింది.!!

పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కొరకు రాష్ట్రము లోని వివిధ ప్రాంతాల నుండి. కాళేశ్వరమునకు ఆర్..టి.సి యాజమాన్యం ప్రతేక బస్సులు నడుపుటకు నిర్ణయించినది. మరియు కాళేశ్వరము లో వివిధ ప్రాంతల వద్ద పార్కింగ్ స్థలాలను గుర్తించి చలువ పందిర్లు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరుగుచున్నది.!! శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద భక్తులకు సరిపోను విధముగా లడ్డు, పులిహోర ప్రసాదములను అందుబాటులో ఉంచడం జరుగుతుంది. అంతేకాకుండా భక్తులకు అన్నదానం మరియు ఉచిత ప్రసాదం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. !! అదే విధ ముగా త్రివేణి సంగమం వద్ద పుష్కరాలు జరిగే పన్నెండు రోజులు సరస్వతి ఘాట్ వద్ద కాశీ నుండి వచ్చే పురోహితులచే ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహిచడం జరుగుతుంది!! దేవాలయము వద్ద పుష్కరాలు జరిగే 12 రోజులు ప్రత్యేక హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాల కొరకు ఏర్పాట్లు చేయడం జరిగింది. !!పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద , పుష్కర ఘాట్ ల వద్ద బస్టాండ్ మరియు పార్కింగ్ స్థలాల వద్ద డాక్టర్లు , వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండే విధముగా ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. !! పుష్కరాల పనులు అన్నీ ప్రారంభమై చురుగ్గా జరుగుచున్నాయి. జిల్లా కలెక్టర్ గారి అధ్వర్యంలో జిల్లా యంత్రాగం మొత్తం పుష్కర ఏర్పాట్ల పనులలో నిమగ్నమై ఉన్నారు. పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి అన్ని పనులు పూర్తి చేయాలనే దృడ సంకల్పంతో అన్ని శాఖల అధికారులు పనిచేస్తున్నారు.

# పోషకాల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది

## మహాదేవపూర్ సిడిపిఓ రాధిక అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఘనంగా పోషణ పక్షోత్సవాలు

*కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

పోషకాల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మహాదేవపూర్ ఐసిడిఎస్



సిడిపిఓ ఆర్. రాధిక రెడ్డి అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో గంగారం, కాటారం సెక్టర్ల అంగన్వాడి టీచర్ల పరిధిలో పోషణ పక్షోత్స వాల కార్యక్రమానికి సిడిపిఓ రాధిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాటుచేసిన పోషక ఆహార పదార్థాలను కాటారం మండలంలోని ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం




వారితో పాటు ఇతరత్ర అధికారులు మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత నుండి దూరమై ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. కావున ఎల్లప్పుడూ చిరుధాన్యాలు, ఆకుకూరలు, స్థానికంగా దొరికే కూరగాయలు, సీజన్లో లభించే పండ్లు, ఇతరత్రా వాటిని సమృద్ధిగా తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు. ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాలలో అందరికీ ఆరోగ్య సూచనలను అంగన్వాడీ టీచర్లు వివరిస్తారని అన్నారు. కావున సంబంధిత తమ చిన్నారులను అంగన్వాడిలో చేర్పించి బాల్యంలో వారికి అవసరమయ్యే ఆటపాటలు, విద్యతో పాటు అన్ని రకాల పోషక గుణాలు కలిగే వాటిని అందిస్తారని అన్నారు. కావున చిన్నారులను ఇంటివద్దే ఉంచకుండా అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదుగురు గర్భిణీ స్త్రీలకు సీమంతం, 6 నెలలు నిండిన పిల్లలకి అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. కార్యక్రమంలో గంగారం, కాటారం సెక్టర్ల అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, బాలింతలు తల్లులు, కిషోర్ బాలికలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనిక, సిహెచ్ ఓ నిర్మల, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఎన్ జిఓ కో ఆర్డినేటర్ సమ్మయ్య, పోషణ అభియాన్ స్వప్న, సూపర్ వైజర్స్ వీణ, శివరాణి, భాగ్యలక్ష్మి , నాగరాణి, మేడిపల్లి సెక్రెటరీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# మొగుళ్లపల్లి ఎం పి ఓ కు అరుదైన గౌరవం

## సంగీతంలో గిన్నిస్ రికార్డు సాధించిన సుభాష్ చంద్రబోస్

*చిట్యాల,(మొగుళ్ళపల్లి) ఏప్రిల్ 15 ప్రభాత వార్త :*




మొగుళ్లపల్లి మండల పరిషత్ అధికారి యు సుభాష్ చంద్రబోస్ సంగీతములో అరుదైన అవార్డును అందుకుని చరిత్ర పుటల్లోకి ఎక్కారు. సంగీతంలో గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ ప్రాంత తొలి వ్యక్తిగా వాసి ఎక్కాడు. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా కు చెందిన సుభాష్ చంద్రబోస్ ఇటీవల గత మూడు నెలల క్రితం మొగుళ్ళపల్లి మండల పరిషత్ అధికారిగా పనిచేస్తున్నారు. సంగీతంలో కీబోర్డు ద్వారా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ బృందంతో డైరెక్టర్ అగస్టన్ ప్రోత్సాహంతో గిన్నిస్ రికార్డు సాధించినట్లు ప్రభాత వార్తతో వివరించారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ పాస్టర్ ఆగస్టిన్ ప్రోత్సాహం తోడు తనకు ఎంతో ఉపకరించిందని పేర్కొన్నారు. స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో కీబోర్డు వాయిస్తూ, సంగీత కళాకారుల బృందం గంట వ్యవధిలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారని, ఏడాది పాటు ఆన్లైన్లో శిక్షణ ఇచ్చి డిసెంబరు 1 2024 ఈవెంట్ జరగగా 14 ఏప్రిల్ 2025న హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో ఆగస్టిన్ చేతుల మీదుగా మెడల్ అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు అత్యున్నత గౌరవం లభించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు.



# భూ భారతి చట్టం.. రైతులకు న్యాయం

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

కాంగ్రెస్ సర్కార్ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి తో రైతులకు న్యాయం జరుగుతుందని ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. భూ భారతి ప్రారంభోత్సవంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ.. ధరణి చట్టం కారణంగా పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వందల ఎకరాల భూ కబ్జాలు, అక్రమ దందాలు చేసి అమాయకపు ప్రజలను పిండి పిప్పి చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ మూట కట్టుకుందని ఆరోపించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు భగవాన్ రెడ్డి, టిపిసిసి సభ్యులు రామిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చంద్రాకర్ రెడ్డి, ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కోటి, యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవం కోసం దేశం ఎదురుచూస్తోంది

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కోసం యావత్ దేశం ఎదురుచూస్తున్నదని మాజీ కో అప్షన్ సభ్యులు మహమ్మద్ జహీర్ పాషా అన్నారు. ఈ మహాసభకు మండలంలోని పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జహీర్ మాట్లాడుతూ.. ఎలాంటి హింసకు తావులేకుండా రాజ్యాంగబద్ధంగా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌ది అని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తదనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ నిర్మాణాత్మక పాలన కొనసాగిస్తే.. 16 నెలలుగా రేవంత్‌రెడ్డి దుర్మార్గపు, రాక్షస పాలన నడుస్తున్నదని మండిపడ్డారు. చైనాలోని గోబి ఎడారి తర్వాత పదేండ్ల కాలంలో కోట్లాది మొక్కలు నాటిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అయితే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాతో ఇండ్లు కూల్చడమే కాకుండా హెచ్‌సీయూలో చెట్లను తొలగిస్తూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో తాగు, సాగు నీటికి కొరత లేదని, అనేక రంగాల్లో నిరక్ష్యాన్లికి గురైన తెలంగాణను అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి పాత సమస్యలను సృష్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 15 మాసాల్లోనే అభాసుపాలైన ఏకైక పార్టీ కాంగ్రెస్

## తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకుంది.

## 10 ఏండ్లల్లో కేసీఆర్ బ్రహ్మండమైన పాలన అందించారు...

## రాష్ట్ర అభివృద్ధిపై తపనా నాయకుడు కేసీఆర్..

## 27న జరగబోయే సభ చరిత్రలో నిలుస్తుంది.

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి,*

ఆధికారంలోకి వచ్చిన 15 నెలల్లో పాలనాపరంగా అభాసుపాలైన ఏకైక ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్స బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాసభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సభావేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఉచిత హామీలతో అమల్లోకి వచ్చిన కాంగ్రెస్‌వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. బహుషా ఏ ప్రభుత్వం కూడా ఇంత తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకున్న సందర్భాలు లేవని చెప్పారు. కాంగ్రెస్‌కూడా ఇంత ప్రజా వ్యతిరేకత వస్తదని ఊహించి ఉండకపోవచ్చన్నారు. బీఆర్ఎ ఎస్ అధినేత కేసీఆర్ గత 10 ఏండ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో బ్రహ్మాండమైపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ పోరాడన్నారు. నాడు తెలంగాసాధిస్తామని చెప్పి సాధించిన ఏకైపార్టీ గులాబా జెండా అన్నారు. తెలంగాణ వెనకబడి ఉన్న ప్రాంతమన్న అభిప్రాయం ఉండేదని, కానీ పాలక పగ్గాలు చేపట్టిన కేసీఆర్ అభివృద్ధిచేసుకోవచ్చని చేసి రుజువు చేశారని కొనియాడారు. దురదృష్టవశాత్తు పార్టీలు గెలుస్తాయి. ఓడుతాయని, కానీ ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా గుర్తు పెట్టుపెట్టుకుంటారనివివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమంపై కేసీఆర్కు ఉన్న తపన మరే నాయకునికి, పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. 25 ఏండ్లు నిండిన పార్టీగా బీఆర్ఎస్ నేడు రజతోత్సవేడుకలకు సిద్ధమైందని, 27న జరగబోయే బహిరంగ సభకు ప్రజల నుంచి స్పందన చాలా బాగుందన్నారు. స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు ప్రజలు ఉత్సాహం.చూపుతున్నట్లు తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యేవొడితెల సతీశ్ కుమార్ చెప్పారు. సభా వేదికను కేసీఆర్ సూచనల మేరకు 500 మంది ప్రతినిధులు కూర్చునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభా ప్రాంగణం, పార్కింగ్ కోసంఇప్పటికే 1200 ఎకరాలు సేకరించాం. వరంగల్ సిద్దిపేట కరీంనగరల నుంచి వచ్చే వాహనాలకు ఆయా రూట్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాం. ఆయా ప్రాంతానాయకులు వచ్చి ముందుగానే పార్కింగ్ స్థలాలను చూసుకుని వెళ్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు సతీకుమార్ తెలిపారు.



# భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*పర్వతగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారం గ్రామంలో 489 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఇదే గ్రామానికి చెందిన మేరుగు రాంబాబుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, పర్వతగిరి తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ గ్రామంలో దర్గాబావికి జనరేటర్‌కు వెళ్లే బాటను ఆక్రమించి గోడ కట్టిన మేరుగు రాంబాబుపై పూర్తిస్థాయిలో విచారణ రిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్నారం గ్రామ ప్రాముఖ్య యాత్ర స్థలం కనుక ప్రతి రోజున వేలాది మంది భక్తులు వచ్చి వెళుతుంటారు. అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై స్థానిక అధికారులకు గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి అక్రమానికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించినట్లయితే వాస్తవాలు బయటికి వస్తాయని వారు వరంగల్ జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.



# వరంగల్ వార్త

# ముల్కనూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

*భీమదేవరపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. మంగళవారం రోజున ఎన్సిఆర్సి లో హనుమకొండ జిల్లా సహకార



అధికారి సంజీవరెడ్డి అనుమకొండ జిల్లా పవర్ సర్ఫనాల శాఖ జిల్లా మేనేజర్ మహేందర్ సంయుక్తంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనం తరం ఎం సి ఆర్ సి కి భూ సంబంధించిన రైస్ మిల్, కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించారు. ఎన్.సి.ఆర్.సి మేనేజర్ రామ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘం నిర్వహణ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కడారి ఆదాం హనుమకొండ జిల్లా సహకార శాఖ భీమిదేవులపల్లి మండల నోడల్ ఆఫీసర్ రవీందర్ సంఘం కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సిల్వర్ జూబ్లీ జరుపుకున్న స్నేహితులు

*భీమదేవరపల్లి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో చిన్ననాటి స్నేహితులు సిల్వర్ జూబ్లీ జరుపుకున్నారు. సోమవారం రోజున ముల్కనూర్ లో199899



విద్యా సంవత్సరంలో ముల్కనూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఆనాడు విద్యను బోధించిన ఉపాధ్యాయులను పాదాభివందనం చేసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని స్నేహితులు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన సుదర్శన్ రెడ్డి ,ఆంజనేయులు, కృష్ణమూర్తి ,నాగేశ్వర్ ,రాజన్న, చంద్రయ్య, మహిపాల్, పాల్గొన్నారు.



జనగామ వార్త

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

*జనగామ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతీరోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జనగామ మండలం పెంబర్తి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు.తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని, అకాల వర్షాలవల్ల



ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు. రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజు తేమశాతం నమోదు చేయాలన్నారు. తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలన్నారు.అదరపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి సరస్వతి, సహకారశాఖ అధికారి రాజేందర్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథిరాం, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## బొట్ల వెంకటేశ్‌కు దళితరత్న అవార్డుతో ఘనసన్మానం

*జనగామ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచ ప్రాంతానికి చెందిన బొట్ల వెంకటేష్ గత 25ఏళ్లగా భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని క్షేత్రస్థాయిలో వ్యాప్తి చేయడంలో నిరంతరం కృషి చేసినందుకు గాను జనగామ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకుడు బొట్ల వెంకటేష్ సేవల్ని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న సోమవారం రోజున హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించింది. దళితరత్న అవార్డు అందుకున్న వెంకటేష్ మాట్లాడుతూ నా యొక్క సేవల్ని గుర్తించిన జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ, చెరుకు రామచందర్ మాదిగ, మేడి పాపన్న, దైద శ్యామ్ సుందర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

*బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మెన ఆంజనేయులు గౌడ్ తండ్రి బొమ్మెన గణపతి గౌడ్ ఇటీవలే మరణించారు. వారి కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, తాజామాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండలయూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, ఎండి.అజీమ్, బొడిగం గోవర్ధన్ రెడ్డి, కక్కెర్ల విజయ్, కుకుడాల పుల్లయ్య, తప్పెట్ల వినోద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీ పోషణ పక్షోత్సవం

*తరిగొప్పుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని కమ్మరిపేట అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ రంగమ్మ, పల్లె దవాఖాన డాక్టర్ ప్రశాంత్ రెడ్డి గర్భిణులకు,తల్లులకు అవగాహనా కల్పిస్తూ 6సంవత్సరాల పిల్లలకు సరైన పోషకాలు కల్గిన ఆహారాన్ని అందించాలన్నారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషక విలువలు కల్గిన ఆకు కూరలు, చిరు ధాన్య గింజలు,కోడిగుడ్లు, పాలు తీసుకోవాలన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు.కార్యక్రమం లో ఏ ఎన్ ఏం వసంతరాణి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ వనిత, ప్రేమలత శారద, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో మోడీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలి

*నర్మెట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



రేషన్ షాపులలో ప్రధాని మోడీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి ధరావతు రాజు నాయక్ అన్నారు. గాం చలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెల్దండలో రేషన్ షాపులను అంగన్వాడీ కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. కరోనా సమయం నుండి ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వమే ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం ఉపాధి హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులేనని కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఇచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రాజ్యాంగాన్ని పలుమార్లు అవమానపరిచిన కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుగుదలను ఓర్వలేక రెండు పర్యాయాలు ఎన్నికలలో ఓటమిపాలు చేసిన ఘనత కూడా సాధించారని అన్నారు. అలాంటి కాంగ్రెస్ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో పాదయాత్రల నిర్వహించడం సిగ్గుచేటు అని తెలిపారు. ప్రతీకార్యకర్త కాంగ్రెస్ కుటీల రాజకీయాలను ప్రజలలో ఎండగట్టాలని ప్రధానిమోడీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు షాతెల్లి రాజు, బొల్లం అవినాష్, కిరణ్, రాజు, గంగ, గాల్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

## జంగిటి విద్యానాథ్ విరాళం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



మండలంలోని పడమటికేశవపూర్ గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న ఎల్లమ్మ గుడికి 50వేల రూపాయలు విరాళంను జంగిటి విద్యనాథ్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గిద్దలరమేష్, చల్ల సంతోష్ రెడ్డి, నరసింహ యాదవ్, అయిలయ్య గౌడ్, మల్లయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, ప్రసాద్ గౌడ్, రమేష్ గౌడ్, హరి గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*నర్మెట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

నర్మెట మండలంలోని మచ్చుపాడుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొల్లపల్లి రాజన్న అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. కాగా, పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి పార్టీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ ఎంపీపీ గోవర్ధన్ మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండి.గౌస్, మాజీ సర్పంచ్‌లు రామిని శివరాజు, కమలాకర్‌రెడ్డి, పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింత కిందిసురేష్, నాయకులు పసునూరి రాజు, తవిటిరెడ్డి రాజిరెడ్డి, గుండేటి రాజశేఖర్, గొల్లపల్లి మురళి, గుర్రం రాజు, గుండేటి చందర్, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకోవడం పిల్లల హక్కు.. చదివించడం పెద్దల బాధ్యత..

*బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*




చదువుకోవడం పిల్లల హక్కు చదివించడం పెద్దల బాధ్యత అని, అందరూ ఈ విషయాన్ని తెలుసుకొని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల బచ్చన్నపేట ప్రధానోపాధ్యాయులు బి.వెంకట రెడ్డి అన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట గ్రామంలోని తల్లిదండ్రులను కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు సువిశాలమైన మైదానం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు గల ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని విషయాన్ని తెలియజేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన విషయాన్ని తెలియజేశారు. ప్రభుత్వాలు కూడా పాఠశాలలో డిజిటల్ క్లాస్‌లు ఏర్పాటు చేసి ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనము, రాగి జావా అందిస్తున్న విషయాలు తెలియచేశారు. ప్రయోగాల ద్వారా మాత్రమే సైన్స్ బోధిస్తూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*రఘునాథపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈనెల 27తేదీన జరగబోయే కేసీఆర్‌భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ మండల ఇంచార్జ్ వై.కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలలో మండలంలోని అయ్యావారి గూడెం, కుర్చపల్లి, గోవర్ధనగిరి, కోమల్ల, మల్లంపల్లి, శివాజీనగర్ గ్రామలలో మండల ఇంచార్జీలు ముఖ్య అతిథిదులుగా పాల్గొని సభకు అధికసంఖ్యలో ప్రజలు కార్యకర్తలు రావాలని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుమార్, మండలపార్టీ కన్వీనర్ ముసిపట్ల విజయ్, ఇంచార్జీలు దోనికెల రమాదేవి, లోక్కుంట్ల శృజన్, దుబ్బాక హరీష్ గౌడ్, తిప్పరపు రమ్య, తిప్పరపు మమత, ఎడ్ల బాల రాజు, ముప్పిడి సాంబ, గ్రామాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, పర్నంది కొమురయ్యా, మంచాల రాజయ్య, తోటకూర సదానందం, వెంకటయ్య, యాదగిరి, స్వామి, మేకల మురళి, సుమన్, రవి, రాములు, మల్లేష్, నర్సింగరావు ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్‌సిసితో విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందుతుంది

నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ఎన్‌సిసిలో చేరడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తితో పాటు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని బాలాజీ విద్యా సంస్థల అధినేత డా.అండ్రు రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎన్‌సిసి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని వ్రాత పరీక్ష, ప్రాక్టికల్స్‌లో మంచి మార్కులు సాధించడం తమకెంతో గర్వకంగా ఉందన్నారు. లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో జరిగిన ఎన్‌సిసి-ఏ సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. ఎన్‌సిసి పదవ




బటాలియన్ వరంగల్ అధికారులు హవల్దార్ నిఖేష్, హవల్దార్‌ద సంతోష్ గార్లతో పాటు ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ యండి.రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎన్‌సిసిలో రెండు సంవత్సరాలు ట్రైనింగ్ పూర్తి చేసుకున్న తర్వాత మా విద్యార్థుల్లో ఎంతో మానసిక దృఢత్వం వారి పరివర్తనలో అనూహ్యమైన మార్పులు వచ్చాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మొత్తం 49మంది విద్యార్థినీ విద్యార్థులు ట్రైనింగ్ పూర్తిచేసుకోగా ఇందులో 40మంది విద్యార్థిని విద్యార్థులు ఏగ్రేడ్ సర్టిఫికెట్లు పొందగా, 9మంది విద్యార్థులు బి- గ్రేడ్ సర్టిఫికెట్లు పొందారు. ఈ కార్యక్రమంలో పిఈటి భవానీచంద్, పార్వతి, ప్రదీప్‌చౌదరి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



చెన్నారావుపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు అధ్యక్షుని నివాసం మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు రామ్‌సింగ్‌తండాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, యువజన సంఘం యూత్ అధ్యక్షుడు రూపిక శ్రావణ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, భూక్య నర్సునాయక్, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, కందిక ప్రవీణ్‌కుమార్, వీరన్ననాయక్; నాయిని శివ, ఇండ్ల సునిల్, బాలకృష్ణ, ఎల్లస్వామి, విరేష్, అభిలాష్, వీరన్న, సాయికుమార్, విజయ్, దిలీప్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



ఈ నెల 27న ఎలుకతుర్తిలో నిర్వహించబోయే భారీ బహిరంగసభకు నర్సంపేట రూరల్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని వచ్చి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కర్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇంచార్జి కోమండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మూటురి రవి, మచ్చిక నర్సయ్య, కొడారి రవి, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, బండారి రమేష్, గడ్డం కొమురయ్య, దూడల ప్రకాష్, మచ్చిక హరీష్, గొడిశాల అశోక్, సంగెం శ్రీకాంత్, అల్లి రవి, బండారి మల్లయ్య, మచ్చిక దేవేందర్, నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికుడు కోటి మొక్కల ప్రాణదాత వనజీవి రామయ్య స్మృతి వనాన్ని హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ దళిజత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం సబ్‌పోస్టు ఆఫీస్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రడెడ్డితో పాటు ప్రభుత్వానికి లేఖ పంపారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ పంచభూతాలలో మమేకమై ఉన్నటువంటి ప్రాణవాయువు విడుదల చేయడంలో పచ్చని చెట్లు ప్రథహ పాత్ర పోషిస్తాయని గమనించిన ఆ మహనీయుడు వనజీవి రామయ్య కోటి మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడిగా యావత్ భారతదేశ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ఆయన గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడు ఇటీవల మృతి చెందడం బాదాకరమని. ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హైదరాబాద్ మహానగరంలోని వనజీవి రామయ్య పేరుతో ప్రత్యేక స్థలాన్ని కేటాయించి అందులో ఆ మహానుభావుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసి బోటానికల్ గార్డెన్, రిసెర్చ్ సెంటర్, బొటానికల్ ఇంప్రూవ్మెంట్స్ మెమోరియల్ లైబ్రరి ఏర్పాటు చేసి చిరస్థాయిగా ఆ మహానుభావుడు ప్రజల గుండెల్లో ఉండేలా చూడాలని ఆయన కోరారు. దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రికి లేక పంపినట్టు బట్టు సాంబయ్య పేర్కొన్నారు. వీరి వెంట స్థానికులు ఉడుత వెంకటయ్య, రాజు, సమ్మయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**-ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్**

ఖానాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని చిలకమ్మనగర్, కీర్యతండా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్‌రెడ్డి, దబిడిపేట గ్రామ క్లస్టర్ ఇంచార్జి పిన్నా తిరుపతిరెడ్డి, ఖానాపురం సొసైటి డైరెక్టర్ అన్నమనేని రవీందర్‌రావు, చిలుకమ్మనగర్ మాజీ సర్పంచ్ దారవత్ సునీత రాజు, బానోతు మురళి, వజ్జ రమణయ్య, వంగ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

ఖానాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

వడగండ్ల వర్షాలకు చేతికందిన పంట నేలపాలైన కూడా ప్రభుత్వం ఎలాంటి సర్వేలు నిర్వహించడం లేదని పంట నష్టపోయిన రైతులందరికి వెంటనే నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుదవారం జాతీయ రహదారిపై రైతులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అధికారులు వెంటనే సర్వే చేపట్టలేనట్లయితే అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులను తప్పుడు నివేదికలందించిన మండల వ్యవసాయ అదికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన కూడా వైరస్ సోకి పంటలు ఎలా నష్టపోయారని చెబుతున్న ఏవోకు రైతులే బుద్ధిచెబుతారని అన్నారు. పంటల నష్టంపై అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ఎకరానికి 25వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎస్ఐ రఘుపతి అక్కడికి చేరుకొని తహసీల్దార్ కిరణ్‌కుమార్‌తో మాట్లాడించారు. రెండు రోజుల్లో పూర్తి సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడ పూలు, సొసైటి డైరెక్టర్ అశోక్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్‌తో పాటు ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన లింగాల రాములమ్మ మంగళవారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మేడి సంతోష్, కన్నం వెంకన్న, మండల రవి, మేడి వెంకటేశ్వర్లు, గ్రామీణ వైద్యుడు కత్తిస్వామి, కుండె భద్రయ్య, కన్నం కుమార్, అన్న కమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నోవోటల్‌లో జరిగిన సీఎల్పి సమావేశంలో డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు పంపిణీ

*భూపాలపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని జి యం కార్యాలయంలో సింగరేణి సంస్థలో నూతనముగా చేరిన 12 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జి యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు. సంస్థలో చేరుతున్న మీరందరూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు. మహిళా కార్మికులు భూగర్భ గనులలో విధులు నిర్వహించడానికి సంసిద్ధంగా ఉండాలని సంస్థలో యువ శక్తి పెరుగుతుందని రక్షణ తో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకై పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.



కష్టపడితేనే సుఖపడగలమని తెలియజేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే చెడు వ్యసనలకు దూరముగా ఉంటూ కుటుంభ సభ్యులతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించాలని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మీ యొక్క తల్లి తండ్రుల త్యాగాలను వృధా కానివ్వకుండా క్రమశిక్షణతో ఒకే ఒకె కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే నినాదంతో సీనియర్ ఉద్యోగులతో కలిసిమెలిసి పనిని నేర్చుకుంటూ రక్షాంతో కూడుకున్న ఉత్పత్తికి పాటుపడాలని కోరారు. అలాగే విద్యావంతులైన మీరు మీ పనితనాన్ని కనబరుచుతూ నాగాలు వద్దు డ్యూటీయే ముద్దు అనే నినాదాన్ని మదిలో పెట్టుకొని గైర్హాజర్లకు దూరంగా ఉంటూ ఎన్నో ఉన్నత పదవులకోసం శ్రమించాలని జి యం కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, సివిల్ డీజీఎం రవి, ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ అరుణ్ ప్రసాద్, డి వై పి ఎం గుండు రాజు, డివైపిఎం శ్రీ క్రాంతి కుమార్ , యూనియన్ నాయకులు బేతేల్లి మధుకర్ రెడ్డి, మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

*భూపాలపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*





ఐ ఎన్ టి ఎస్ ఓ నిర్వహించిన పరీక్షా ఫలితాల్లో భూపాల్ పల్లి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 125 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో మొదటి బహుమతి టాబ్(టాబ్ )వెన్నంపల్లి వినూత్న,3వ తరగతి సాధించింది. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ దేవా నాయక్ చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీరాల అనిల్ మాట్లాడుతూ నేటి పోటీ పరీక్షలను ధీటుగా ఎదుర్కోవడానికి ఇలాంటి జాతీయస్థాయి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థుల యొక్క మేధాసంపత్తిని పెంచడమే శ్రీ చైతన్య కరికులమని ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ వెన్నంపల్లి భాస్కర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేటీకే5 లో మాన్ రైటింగ్ పాడిగించాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోనికేటీకే5 లో మ్యాన్ రైడింగ్ ను పొడిగించాలని సిఐటియు నాయకులు సింగరేణి జనరల్ మేనేజర్ ను మంగళవారం వినతిపత్రం అందజేసి కోరారు. కేటీకే అయిదవ గనిలో 21 లెవెల్ నుండి 31 వరకు మ్యాన్ రైడింగ్ లేకపోవడం వల్ల కార్మికులు దిగటానికి ఎక్కటానికి చాలా ఇబ్బందులు పడుతూ సమయా భావం అధికమై పనిచేసేటందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ పేర్కొన్నారు. అలాగే ఎక్కేటప్పుడు కూడా కష్టతరంగా ఉందనీ వయసు మీరిన కార్మికులు ఇంకా ఇబ్బంది పడుతున్నారనీ, గతంలో అనేక సంవత్సరాలుగా ఈ ఇబ్బందులను కార్మికులు యజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా ఇప్పటివరకు దానిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందనీ ఆరోపించారు. అండర్ గ్రౌండ్ లో కొత్తగా కట్టిన వాష్ రూమ్లలో నుంచి బయటకు వచ్చే మలినాలు మరల తాగే నీటిలో కలుషితం అవుతున్నాయని కార్మికులు తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. సమస్యను పరిశీలించి నివారించాలని కోరారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే మ్యాన్ రైడింగ్ సిస్టంను 21 లెవెల్ నుండి 30 లెవెల్ వరకు పూర్తి చేయించాలని ఏరియా ఇంచార్జ్ జిఎం వెంకట్రామిరెడ్డికి మెమోరండం అందజేసి తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు తోపాటు బ్రాంచి సెక్రటరీ కంపేటి రాజయ్య కోరారు. దీనిపై జిఎం గారు స్పందిస్తూ వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## కోల్‌కత్తాలో అంతర్జాతీయ సదస్సు

**హాజరైన కార్మిక నేత జనక్‌ప్రసాద్**

*భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త*





బొగ్గు రంగంలో న్యాయమైన మార్పు అంశంపై అంతర్జాతీయ సదస్సు ఈనెల 14, 15 తేదీలలో కోల్‌కత్తాలో నిర్వహించగా ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్‌ప్రసాద్ హాజరయ్యారు. బొగ్గు ఆధారిత శక్తి ఉత్పత్తి క్రమంగా తగ్గుదల చోటు చేసుకుంటున్న తరుణంలో ఉద్యోగుల భద్రత, వేతనాలు, సామాజిక రక్షణ, మహిళలు, తాత్కాలిక వర్కర్ల హక్కులు వంటి అంశాలను ప్రభుత్వం, కార్మిక శాఖ, యాజమానులు సమన్వయంగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సమావేశంలో పేర్కొన్నారు. న్యాయమైన మార్పుల విషయంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం శక్తివంతమైన ట్రేడ్ యూనియన్‌ల కూటమిని ఏర్పాటు చేయాలని, గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి గొంతు ప్రభుత్వానికి వినిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో కార్మిక నేత బి జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు సరైన శిక్షణ, పునర్నిర్మాణ అవకాశాలు, కుటుంబ రక్షణ, భవిష్యత్, ఉద్యోగ భద్రత వంటి అంశాలను ప్రభుత్వానికి తగిన విధంగా సూచించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీయల్ అసిస్టెంట్ సెక్రటరీ కాన్ మట్సు జూకి, ఐఎన్‌ఎంఎఫ్ జనరల్ సెక్రటరీ ఎస్ క్యూ జామా, ఐటీయూసి ఏపి డైరెక్టర్ డాక్టర్ ఫహీముద్దీన్ పాషా, హెచ్‌ఎంఎస్ ప్రతినిధి జావేద్ అఖ్తర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదు

*మహాదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా సీతానాగారం గ్రామానికి చెందిన సంగిశెట్టి కిశోర్ అను అతను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం బ్రాహ్మణపల్లి ఇసుక క్వారీలో సూపర్ వైజర్ గా పని చేస్తు ఉండేవాడు. 2018 సంవత్సరంలో కిశోర్ స్నేహితుడు ఇసుక క్వారి ఇంచార్జి అయిన విజయనగరంకు చెందిన చోడవరపు నర్సింహమూర్తి అనతను మహాదేవపూర్ మండలం ఎడవల్లి గ్రామానికి చెందిన గోగుల లలిత అను యువతిని ప్రేమ వివాహం చేసుకోవడానికి విజయనగరం తీసుక పోయాడు. అందుకు నర్సింహమూర్తి స్నేహితుడు కిశోర్ సహకరించాడనే కోపంతో సదరు యువతి తమ్ముడు గోగుల విజయ్ తేదీ 26.08. 2018 రోజున రాత్రి సుమారు 8గంటల సమయములో కిశోర్ ఇసుక క్వారీ వద్ద ఉండగా గొడ్డలితో నరికి చంపినట్లు తెలిపారు. ఇట్టి విషయమై మృతుని తండ్రి సంగిశెట్టి దుర్గారావు తేదీ 27.08. 2018న మహాదేవ్‌పూర్ పీఎస్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పుడు ఎస్ హెచ్ ఓగా ఉన్న డి. విజయ్ కుమార్ నిందితునిపై హత్య కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి అప్పటి మహాదేవపూర్ సీఐగా ఉన్న ఎం. రంజిత్ కుమార్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. తదుపరి సీఐ గా వచ్చిన అంబటి నర్సయ్య నిందితుడిపై సరియైన సాక్షాదారాలతో చార్జిషీట్ ఫైల్ చేసినట్లు పేర్కొన్నారు. కోర్టులో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్లు కే. వినోద్ మరియు కే. రమేష్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారని, నిందితునిపై నేరం రుజువు అయినందున జయశంకర్ భూపాలపల్ల జిల్లా కోర్టు ప్రధాన న్యయమూర్తి పి. నారాయణబాబు నిందితుడికి జీవిత ఖైదు మరియు 10,000 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చినట్లు వెల్లడించారు.ఇట్టి కేసులో సరియైన సమయంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి, సీఐ రాంచందర్ రావు మరియు శ్రీ। పవన్ కుమార్ లను అప్పటి దర్యాప్తు అధికారులను కోర్టు లైజన్ ఆఫీసర్ మరియు కోర్టు కానిస్టేబుల్లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

## రాష్ట్ర రాజధాని సింగరేణి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి

**ఆమోదం తెలిపిన తెలంగాణ సర్కార్**

**కార్మిక నేత జనక్‌ప్రసాద్ చొరవతో**

**ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

*భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త*

ఉత్తర తెలంగాణలో విస్తరించి ఉన్న సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, రిటైర్డ్ కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్యంను అందించటం కోసం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ చేసిన శ్రమ వృదా కాలేదు. సింగరేణి కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరంలో ప్రత్యేకంగా కార్మికులు, రిటైర్డ్ కార్మికుల కోసం సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం చేయాలని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్ (ఐఎన్‌టియుసి) సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ చేసిన ప్రతిపాదనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. సింగరేణిలో సుమారు 43000 కార్మికులు, 2400 మంది అధికారులు, 25000 మంది కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వేల మంది పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఉన్నారు. ప్రతి రోజు సుమారు 100కు పైగా స్పెషలైజ్డ్ వైద్యం కోసం ప్రవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయబడుతుండటం సంస్థపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడుతున్నది. దీనికి తోడు కార్మిక కుటుంబాలకు రిఫర్ చేయబడిన ఆసుపత్రులకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన కార్మిక నేత జనక్‌ప్రసాద్ సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం, సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకుపోవటం జరిగింది. ఎట్టకేలకు కార్మికుల ఆరోగ్య భద్రతను గుర్తించిన ప్రభుత్వం హైదరాబాద్‌లో సింగరేణి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని మంజూరు చేసింది. ఆసుపత్రి నిర్మాణంకు సమయం పట్టే అవకాశం ఉన్నందున హైదరాబాద్ బేగంపేటలో ఇప్పటికే ఉన్న అభివృద్ధి చెందిన ఆసుపత్రిని దీర్ఘకాలికంగా లీజుకు తీసుకొని తక్షణమే సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ద్వారా సేవలు అందించాలని జనక్ ప్రసాద్ ప్రతిపాదించారు. రిఫరల్ సేవలతో ఆలస్యం జరుగుతుండటం, సింగరేణి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను అందించటం కోసం వెంటనే సింగరేణి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని జనక్‌ప్రసాద్ ప్రతిపాదనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలో ఇందుకు అవసరమైన చర్యలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని కార్మిక నేత జనక్‌ప్రసాద్ తెలిపారు.



# వర్గసమాజం ఉన్నంత వరకు వర్గ పోరాటాలు సాగుతూనే ఉంటాయి

**-ముక్తార్‌పాషా స్మారక స్థూపం ఆవిష్కరణలో**

**-న్యూడెమోక్రసి కేంద్రకమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు**



బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త: వర్గసమాజం ఉన్నంత వరకు వర్గ పోరాటాలు సాగుతూనే ఉంటాయని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఐఎఫ్‌టియు మాజీ జాతీయ కార్యదర్శి ముక్తార్ పాషా స్మారక స్థూపాన్ని ఆవిష్కరించగా ఆ పార్టీ మహిళా సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు వి.సంధ్య జెండా ఆవిష్కరించారు. పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఆవునూరి మధు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తుందని శ్రామికవర్గంపై దాడులు అణిచివేతలు పెరుగుతున్నాయన్నారు. సామ్రాజ్యవాద, ఫ్యూడల్ పెట్టుబడిదారి శక్తులను ఎదుర్కోవడానికి విప్లవ శక్తుల ఐక్యత తక్షణ అవసరం ఉందన్నారు. దోపిడీలేని సమ,సమాజాన్ని నిర్మించటమే పాషాకు అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈ సభలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, కె.గోవర్ధన్, పివోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వి.సంధ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, అనురాధ, సీతారామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, రాము, సాగర్, ఐఎఫ్‌టియు నాయకులు వీరభద్రం, రాసుద్దీన్, నాగేశ్వరరావులు ప్రసంగించారు. సభకు ముందు కొంత్తపెట బయ్యారంలో వందలాది మంది కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, సారంగపాణి, నాగేశ్వరరావు, ప్రసాద్, లింగ్య, యాకన్న, సత్యనారాయణ, సక్రు, దేవేందర్, శ్రీశైలం, పుల్లన్న, సూర్యం, తిరుపతమ్మ, ఊకెపద్మ, మధు, నాగరాజు, వీరభద్రం, చైతన్య, గణేష్, వెంకటయ్య, లింగయ్య, వెంకన్న, హరీష్, భారతి, లక్ష్మీ, కవిత, ఐలమ్మ, శారధ, గౌని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# మానవత్వం చాటిన సీతారాంపురం కాలనీవాసులు

మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని సీతారాంపురం ఎస్సి కాలనీకి చెందిన కొమ్ము పరుశురాములు-రాధ దంపతులకు ముగ్గురు సంతానం. వీరి కుటుంబం కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధి కోసం హైద్రాబాద్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో పెద్ద కుమార్తె స్పందన ఆర్థిక ఇబ్బందులు తాళలేక కుటుంబ సభ్యుల కలహాలతో మనస్తాపానికి గురై ఏప్రిల్ 6న ఆత్మహత్య చేసుకుంది. వారి ఆర్థిక ఇబ్బందులు గుర్తించిన సీతారాంపురం కాలనీవాసులు మంగళవారం పరామర్శించి కాలనీ పెద్దలు, యూత్ కలిసి దశదిన కర్మలకు కావాల్సిన ఏర్పాట్లకు రూ.20వేల నగదుతో పాటు క్వింటా బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. బోర గంగయ్య యాదవ్, జనక ముత్తయ్య, ఉదయ్, రేఖ, వెంకటేశ్వర్లు, భద్రయ్య, శ్రీను, రామన్న, మురళీయాదవ్, బయ్య లింగన్న, రవి, శ్రీను, రవి, నరేష్, మల్సూర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మెకానిక్‌కు ఘననివాళ్ళు

గార్ల, ఏప్రిల్15 ప్రభాతవార్త:



ఇద్దరు స్నేహితులతో కలిసి కారులో గార్ల నుండి మండల పరిధి తిర్లాపురం గ్రామానికి వెళ్తున్న క్రమంలో తిర్లాపురం గ్రామసమీపంలో ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని తీవ్రగాయాలు పాలైన మెకానిక్ ఒంటెపాక శివకుమార్ జిల్లాకేంద్రంలోని ఒప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందాడు. కొంతకాలంగా మెకానిక్ పనులు చేస్తు జీవనం కొనసాగిస్తు ఉన్నాడు. మృతదేహాన్ని మండల వివిధ పార్టీలకు చెందిన నాయకులు సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరరావు, గంధసిరి వీరన్న, పాల్య కిషన్, తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారకరామారావు, తదితరులు నివాళ్ళు అర్పించిన వారిలో ఉన్నారు.

# అస్వస్థతకు గురై మహిళ మృతి

గార్ల, ఏప్రిల్15 ప్రభాతవార్త:



నిత్యం కూలీపనులు చేసుకుంటు కుటుంబ పోషణ చేసుకుంటున్న మహిళ మిర్చి పొలంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురై మృతిచెందిన విషాదసంఘటన మండలంలో మంగళవారం జరిగింది. మిర్చి తెంపటానికి వెళ్ళిన మహిళలు తెలిపిన వివరాల ప్రకారం జీవంచిపల్లి గ్రామానికి చెందిన బాదం సుశీల(57) మహిళ నిత్యం కూలిపనులు రిత్య కొంతమంది మహిళలతో మిర్చి తెంపటానికి రోజులాగా వెళ్తున్న క్రమంలో ఉదయం 6గంటలకు మిర్చిచేనులో మిర్చి తెంపటానికి వెళ్ళి అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు బ్రతుకు తెరువు కోసం పట్టణాలలో ఉంటున్నారని, గత20సంవత్సరాలుగా ఒంటరిగా జీవిస్తు నిత్యం కూలీపనులు చేసుకుంటు జీవనం సాగిస్తుందని తెలిపారు.

# మృతిచెందిన మహిళ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

గార్ల, ఏప్రిల్15 ప్రభాతవార్త: మిర్చితోటలో మిర్చితెంపటానికి వెళ్ళి ఒక్కసారిగా అస్వస్థతకు గురై మృతిచెందిన జీవంచిపల్లికి చెందిన బాదం సుశీల(57) కుటుంబానికి రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ తరుపున 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒంటరిగా నిత్యం కూలీపనులు చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న కుటుంబ పెద్దదిక్కు కాస్తా దూరం కావడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని, అందుకు ప్రభుత్వం వెంటనే కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

# ప్రాణాలు పోయిన గుడిసెలను వదులుకోం

**-పోలీసులకు గుడిసెవాసులకు మధ్య వాగ్వివాదం**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్15,ప్రభాతవార్త: ప్రాణాలు పోయిన తాము గుడిసెలను వదులుకునేది లేదని కలెక్టరెట్ సమీపంలో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న ప్రజలు అంటున్నారు. మంగళవారం పోలీసులు గుడిసెలను ఖాళీ చేయించడానికి వందమంది పోలీసులు అక్కడకు చేరుకోగా కొద్దిసేపు గుడిసెవాసులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ మేరకు గుడిసె వాసులు మాట్లాడుతూ గత 3,4సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని ఇక్కడే నివసిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. అనేక ఇబ్బందులకు తట్టుకొని నివసిస్తున్నామని అన్నారు. గత ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య మురళీనాయక్ నన్ను గెలిపిస్తే తక్షణమే గుడెసలకు పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో మేము కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా మాకు పట్టాలు ఇవ్వకపోగా పోలీసులతో మమ్ములను ఖాళీ చేయించాలని చూస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే మాకు ఇళ్లపట్టాలు ఇప్పించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు.



# వేసవిలో దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం

**-జనవికాస సంస్థ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర**

మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:



వేసవికాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జన వికాస సంస్థ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని గుండెపూడి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కుమార్తె పూజిత జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చల్లని త్రాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడమైందన్నారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జనవికాస సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్ జుజ్జూరి వాణి, దొనికెన ఉపేంద్ర, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

గార్ల, ఏప్రిల్15 ప్రభాతవార్త: జీవితంపై విరక్తిచెంది ఎలుకల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు చెందిన సంఘటన సోమవారం మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామంలో కర్ణకంటి మధు(37) మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా నిత్యం మద్యం తాగుతూ ఉంటున్నాడు. జీవితంపై విరక్తి చెంది ఎలుకల మందు సేవించి వాంతులు చేసుకుంటున్న క్రమంలో మృతుడి భార్య పార్వతి బంధువు సహాయంతో గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమచికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు మృతుడి భార్య కర్ణకంటి పార్వతి ధరఖాస్తులో పేర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సన్న రకం ధాన్యానికి బోనస్ రైతులకు భరోసా

**గతం కంటే పెరిగిన సాగు విస్తరణం**

**వానాకాలం బోనస్‌కోటి 65 లక్షల 79 వేల రూపాయలు**

**చెల్లింపుఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

<u>*నరసింహుల పేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*</u>

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు రైతు పండించిన సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గత వానాకాలం సీజన్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలు అమ్ముకున్న ప్రతి ఒక్క రైతుకు 500 రూపాయలు బోనస్ చెల్లించడంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు దీంతో పాటు గత వానకాలం ప్రభుత్వం చెల్లించిన 500 రూపాయల బోనస్ తో రైతుల కావలసిన పంట



పెట్టుబడికి ఆసరాగా ఉండడంతో రైతులు దొడ్డ రకం పంటల విస్తరణ సగం తగ్గించి సన్న







రకంధాన్యాల పంటల వైపు రైతులు ముగ్గు చూపుతున్నారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో గత వానాకాలం సీజన్లో మొత్తం 6,543 ఎకరాలకు గాను 5661 ఎకరాలు సన్న రకం 561 ఎకరాలు దొడ్డ రకం గత వాన కాలం మించి ఈ యాసంగి మొత్తం 7153 ఎకరాల సాగు విస్తరణలో 636 6ఎకరాలు సన్న రకం 778 దొడ్డ రకం పంటలను సాగు చేశారు ప్రభుత్వం రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని మండలంలోని నర్సింహులపేట పెద్దనాగారం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ముంగిమడుగు వంతడుపుల గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో గత వానకాలం సీజన్లో నాలుగు సెంటర్ల నుండి 33 వేల 5 వందల యాభై క్వింటాల సన్న రకం పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసింది ఈ యాసంగి సన్న రకాల పంట విస్తరణ సాగు పెరగడంతో సుమారు 44 వేల క్వింటాల సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రాలకి రావచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు.

# తొర్రూరు వార్త

## డిఎంహెచ్ఓ పిహెచ్‌సీ సందర్శన

<u>*నెల్లికుదురు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త*</u>



మండల కేంద్రంలోని పిహెచ్‌సీని డిఎంహెచ్ఓ రవి రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వైద్యశాఖ అధికారిగా మొదటిసారి బాద్యతలు తీసుకున్న తరువాత జిల్లాలోని అన్ని అస్పత్రులను సందర్శిస్తున్న క్రమంలో నెల్లికుదురు పిహెచ్‌సీని సందర్శించామన్నారు.అస్పత్రిలో రికార్డుల నిర్వాహాణ,వైద్యం అందిస్తున్న తీరు.సిబ్బంది పనితీరు వంటి అంశాలను పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్దానిక డా.రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసంలో అర్హులకు సేవలందించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

<u>*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్15,ప్రభాతవార్త:*</u>



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకంలో అర్హులకు రుణసదుపాయం కల్పించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పథకంలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం సదుద్దేశ్యంతో యువత స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి సాదించాలనే ధ్యేయంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు సహకరించాలన్నారు. అలాగే వేసవి నేపథ్యంలో జిల్లాలోని 1320హ్యాబిటేషన్స్, మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పంచాయతీరాజ్, మిషన్‌భగీరథ, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు అనునిత్యం మండలంలోని గ్రామాల స్థితిగతులు, త్రాగునీరు సరఫరా, శానిటేషన్ తనిఖీ చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ తదితర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, ఆయా శాఖల అధికారులు నర్సింహస్వామి, శ్రీనివాసరావు, దేశీరాం, శ్రీనివాస్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ మూర్తి ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కురవి ఉన్నత పాఠశాలలో పాతటేకు కాలప వేలం

<u>*కురవి,ఏప్రిల్15,ప్రభాతవార్త:*</u>

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాతభవనం కూల్చివేయగా ఉన్న టేకు కర్రను వేలం వేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ వాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు ముందుగా రూ.5వేలు రిఫండబుల్ డిపాజిట్ చేసి పాల్గొనాలని తెలిపారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

<u>*తొర్రూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త,*</u>



గుడుంబా తయారుచేసినా,రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్,తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు.ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి,కమలహాసన్ రెడ్డి,ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో 6 కేసులు నమోదు చేసి 6 మందిని అరెస్టు చేశారు.40 లీటర్ల నాటు సారా,410 కిలోల నల్లబెల్లం,100 కిలోల పటిక స్వాధీనం చేసుకోవడంతో పాటు 1 స్విఫ్ట్ డిజైర్ కారు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు,రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని,సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు.గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు నాగేవ్వరరావు,బి.బాలరాజు,జి చంద్రశేఖర్,తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి,శంకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలి

<u>*మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్15,ప్రభాతవార్త:*</u>

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేయాలని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కోరారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ మరణించి 35సంవత్సరాలు కావోస్తున్నప్పటికీ ఇప్పటికే మండలకేంద్రాలు, గ్రామపంచాయతీల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, జిల్లాకేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయలేకపోవడం విచారకరం అన్నారు. రాజీవ్‌గాంధీ సేవలను వారి కుటుంబ త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే రాజీవ్‌గాంధీ విగ్రహం మానుకోటలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు రాజు, బోనగిరి గిరిధర్‌గుప్తా, నిమ్మల శ్రీను, వెంకన్న, లక్ష్మి, రమేష్, విజయ, లింగాల వీరభద్రంగౌడ్, శంకర్‌నాయక్, విజయలక్ష్మి, పద్మం ప్రవీణ్, రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలకు మోక్షంఎప్పుడో..?

**ఎదురుచూస్తున్న విద్యార్థులు,తల్లిదండ్రులు**

<u>*చిన్నగూడూరు,ఏప్రిల్15,ప్రభాతవార్త*</u>



చిన్నగూడూరు మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో రూ.3.50కోట్లతో కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాల భవనం తమ సొంత భూమిలో నిర్మిస్తున్నారని చిన్నగూడూరు గ్రామానికి చెందిన ఒక రైతు కోర్టులో పిటిషన్ వేయడంతో పనులు నిలిపివేయాలని కోర్టు స్టే ఆర్డర్ ఇవ్వడంతో అర్థాంతరగా పాఠశాల పనులు మద్యలోనే నిలిచిపోయాయి. ఆ తర్వాత గ్రామంలో కొంతమంది నాయకులు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రైతుతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ సదరు రైతుకు న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో రైతు తన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు సంతకాలు కూడా పెట్టి వచ్చానని లాయర్ వారం రోజుల్లో పని అయిపోతుందని చెప్పారని ఇప్పటికీ ఎలాంటి సమాచారం లేకుండా మిగిలిపోయిందన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే మరోక్కసారి చొరవ తీసుకొని పాఠశాల నిర్మాణం కొరకు కోర్టు ద్వారా ఉత్తర్వులు వచ్చేలా చూడాలని మండలకేంద్రానికి చెందిన ప్రజలు, విద్యార్థులు వేడుకుంటున్నారు.

**తహశీల్దారు మహబూబ్‌అలీ వివరణ:**

తహశీల్దారు మహబూబ్‌అలీని వివరణ కొరగా కస్తూర్బా పాఠశాల నిర్మాణంపై కోర్టులో స్టే ఆర్డర్ వేసిన రైతు కోర్టుకు వెళ్లి లాయర్‌ను కలసినట్లు తెలిసింది కాని మాకు ఇంకా అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

## వేసవి నీటి ఎద్దడిని నివారించేందుకే బోరుబావి ఏర్పాటు

<u>*దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*</u>

వేసవి నీటి ఎద్దడిని నివారించేందుకు బోరుబావిని ఏర్పాటు చేసినట్లు దుగ్గొండి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి బాబు అన్నారు. మంగళవారం తొగర్రాయి కనకదుర్గమ్మ గుడి ఆవరణంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బోరుబావి వేయించడం జరిగిందని, నీళ్లు సమృద్ధిగా పడ్డాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామీణ ప్రాంత ప్రజలు నీటి బాదలు ఎదుర్కొకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి బోరును వేయించినట్లు, ప్రజలు బోరుబావిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాసా చేరాలు, ఉపాధ్యక్షులు బుసాని రాజు, ఆవుల నరసింహరెడ్డి, కొత్తపెల్లి తిరుపతి, కాలువల నరేందర్, బుసాని ఏకాంబరం, గుడికందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధికి డైయిరీల ఏర్పాటు

## ముల్కనూరు డైయిరి తరహా నియోజకవర్గంలోని రెండు ప్రాంతాల్లో ఏర్పాటుకు కృషి

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

## బల్దియా పరిధిలోని 16, 17 డివిజన్లో ఎస్ టి పి ల ఏర్పాటుకు వెంటనే స్థల సేకరణ చేయండి

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి

## నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి పరకాల నియోజకవర్గం లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ముఖ్యమంత్రి ఆలోచన మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డైయిరీలు ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి సంబంధిత శాఖల అధికారులతో పాల డైయిరి ఏర్పాటు, మార్కెటింగ్, కుట్టు మిషన్ల కేంద్రం ఏర్పాటు, పరకాల నియోజకవర్గం లోని బల్దియా పరిధిలో గల 15, 16 ,17 డివిజన్లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంత మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించుటకు గాను ముల్కనూరు డైయిరీ తరహా డైయిరీలను పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని వంచనగిరి గ్రామంలో దామెర మాండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు, అందుకు అనువైన స్థలాన్ని కూడా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత మహిళా సంఘాలు పాలను ఉత్పత్తి చేసి సేకరించి, పట్టణ ప్రాంత మహిళా సంఘాలు మార్కెటింగ్ చేసి విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమర్థవంతంగా మార్కెటింగ్ నిర్వహించుటకు గాను ముందుగా హనుమకొండ , వరంగల్ నగరాల్లోని నాలుగు వార్డుల చొప్పున ప్రతి వార్డులో 35 గృహాలకు ప్రణాళికాబద్ధంగా ఇంటింటి సర్వే నిర్వహించి నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. బల్దియా పరిధిలోని ధర్మారం, గొర్రెకుంట, గాడిపల్లి ప్రాంతాల్లో బల్దియా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు త్వరితంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా టైలరింగ్ మగ్గం టై అండ్ డై, బ్యూటిషన్ కోర్సులను నేర్చుకునే విధంగా మహిళలను అవగాహన కల్పించి ఆర్థికంగా ఎదిగేలా సహకరించాలన్నారు.సంగ్నె, గీసుకొండ మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లో మహిళలు శిక్షణ పొందడం ద్వారా వివిధ ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవడంతోపాటు ఆర్థిక పురోగతిని సాధించవచ్చని అన్నారు.పరకాల నియోజకవర్గం బల్దియా పరిధిలోని 15, 16, 17 డివిజన్లో మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఫైనాన్స్ గ్రాంట్స్, ఎస్ ఎఫ్ సి నిధుల క్రింద చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఈ సందర్భంగా డివిజన్ల వారీగా శాసనసభ్యులు సమీక్షించారు. 672 లక్షల 49 వేల రూపాయల వ్యయంతో 21 అభివృద్ధి పనులను దీపాలపరమైన అనుమతులు మంజూరు కాగా, అందులో కొన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ పురోగ దశలో ఉన్నాయని, ఇంకను టెండర్ కానీ 9 పనులను వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు లీకేజీలను అరికడుతూ చివరి ఇంటి వరకు మంచినీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు.ఏదైనా కారణాలవల్ల నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఆయా డివిజన్లో బోర్ల ఫ్లషింగ్, ఓపెన్ బావిలకు మూతలు వేయాలన్నారు. పారిశుద్ధం బ్లీచింగ్ ఫాగింగ్ వీధి దీపాల నిర్వహణ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ తదితరుల పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. జంక్షన్ల విస్తరణ సుందరీకరణ, రహదారుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడానికి సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ జిడబ్ల్యు ఎం సి వ్యాప్తంగా 66 డివిజన్లలో 2057 జనాభాకు సరిపడా సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బిల్డ్ కాన్ సంస్థ ప్రతినిధులుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారుఅండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లో భాగంగా 16, 17 డివిజన్లో సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లో ఏర్పాటుకు ప్రతి డివిజన్లో రెండు ఎకరాల స్థలం అవసరము ఉన్నందున , ప్రభుత్వ స్థలం అందుబాటులో లేనందున ప్రైవేటు స్థలాన్ని వెంటనే గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ పరిధిలోని 15, 16,17 డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టుకు పూర్తిగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలోని ఆధ్వర్యంలో టి ఎల్ ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ల ద్వారా మార్కెటింగ్ కొరకు సర్వే నిర్వహించి నాలుగు రోజుల్లో నివేదిక సమర్పిస్తామన్నారు. ఆయా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి ఎలా చర్యలు తీసుకుంటామన్నారు.పట్టణ గ్రామీణ ప్రాంత ఎస్ హెచ్ జి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించుటకు బల్దియా తరఫున తరఫున సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ వరంగల్ జిల్లాల డిఆర్డిఏ లు మేను శ్రీను కౌసల్యా దేవి బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిపి రవీంద్ర రాదేకర్ , సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సెక్రటరీ అలివేలు డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్ డి ఎం సి రజిత టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రపంచానికే దిక్సూచి అంబేడ్కర్

## -ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

విశ్వరత్న ప్రపంచ మేధావిగా కీర్తిప్రతిష్టలు పొందుతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికే దిక్సూచి అని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. భారతరత్న, భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయం ఎబివిపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంఅంబేడ్కర్ దార్శనికత అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి జాత్యహంకారం, ద్వేషం, కుల వివక్షత, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి భారత దేశంలో కుల



రహిత సమాజాన్ని కాంక్షించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్లోబల్ ఐకాన్అని ఆయన జీవితం నేటి తరాలకే కాక బావితరాలకు కూడా ఆదర్శనీయమని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. ఈ సెమినార్‌లో ఆచార్య ఇస్తారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎబివిపి అధ్యక్షుడు మేరుగు సాయికుమార్, అంబాల కిరణ్, పూజ, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, గట్టు ప్రశాంత్,సంయుక్త, సాయి ప్రియ, శివ, ఎలేంద్ర, జగత్ కృష్ణ, చంద్ర శేఖర్, జ్ఞానేశ్వర్, సరయు చైతన్య,కావ్య శ్రీ, తనుజ,తదితరులు పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు యథావిదిగా జరుగుతాయి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (నాన్ ప్రొఫెషనల్) రెండవ, నాల్గవ, అరవ సెమిస్టర్ రెగ్యులర్ పరిక్షలు, మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరిక్షలు ముందుగా ప్రకటించిన విధంగా ఏప్రిల్ 21 వ తేది నుంచి యధావిదిగా జరుగుతాయి అని విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏఏ కళాశాలలు అయితే విద్యార్థుల పరిక్షల ఫీజు చెల్లించాయో ఆ కళాశాలల విద్యార్థులకు మాత్రమే పరిక్షలు నిర్వహిస్తామని అ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లో చూడవచ్చు అన్నారు.

# భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహణ కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించుటకు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ నూతన చట్టాలు పై ప్రజలకు అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించడమైనది. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ సురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూ భారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్దం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించడమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపరింటెంట్లు పాల్గొన్నారు.



## నూతన రెవెన్యూ చట్టం భూ భారతి పై ప్రజలకు అవగాహన సదస్సులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, ములుగు జిల్లాలోనిరెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ అధికార బృందాలు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన అనంతరం పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ని వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలో భూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. 17వ తేదీ నుంచి రెవిన్యూ బృందాలు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై రెవిన్యూ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం నేతలతో కలిశారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి, స్థానిక సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై చర్చించనట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల బలోపేతం కోసం అధికంగా నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో ఎమ్మెల్యే వెంట బయ్యారం సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లు ఉన్నారు.

# భూమి హక్కుల రికార్డుగా భూ భారతి

- భూ భారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా తహసీల్దార్లు, ఎంపీఓలు, ఏఈఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుల గురించి, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి నూతన ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ చట్టం కింద హక్కుల రికార్డ్ ను రూపొందించడం, భూమి పై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు భూ భారతిలో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్4,5,7ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31నాడు భూములకు సంబంధించిన పహాణీలను ఆన్లైన్ లోనే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇప్పటివరకు 162 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతీరోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. అదే విధంగా ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కుటుంబంలోని వ్యక్తుల వివరాల నమోదు, తీసివేతలను పకడ్బందీగా చేపట్టాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై

# ప్రజలకు అవగాహన కల్పించాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో పూరెస్టు ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హుల ఎంపిక చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్ర, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లద్దాలు అందించిన ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే చలువ కళ్లద్దాలు అందించారు. ఎండ తీవ్రతను ఎక్కువగా ఉండటంతో సిబ్బందికి కంటికి చల్లదనన్నీ ఇచ్చే కంటి అద్దాలను ఎస్పీ ప్రత్యేక చొరవతో తెప్పించి, సిబ్బందికి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అతినీల లోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నందున, కంటి అద్దాలను సిబ్బంది అందజేశామని, సిబ్బంది తప్పకదరించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చలువ కళ్ళద్దాల వలన దుమ్ము, ధూళితో కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని అన్నారు. అలాగే సిబ్బంది ఎప్పటికప్పుడు తగినంత మంచినీరును తాగాలని, ట్రాఫిక్ సిబ్బంది, అధికారులు, ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో భూపాలపల్లి, డిఎస్పీ ఎ.సంపత్ రావు, భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారుల ఎదుగుదలపై అవగాహన

చిల్పూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి, లింగంపల్లి గ్రామలలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో పిల్లల ఎదుగుదలకూ, చిన్నపిల్లల ఎదుగుదలకు మండల ఇంచార్జ్ దూలమ్మ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అంగన్వాడీ సెంటర్లలో ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ దూలమ్మ పాల్గొని మాట్లాడుతూ చిరుధన్యలు ఆకుకూరగాయలు గురించి గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వెయ్యి రోజులు ప్రాముఖ్యతనూ తెలుపడం జరిగింది. గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల బిడ్డ ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. శ్రీపతిపల్లి1, 2, లింగంపల్లి 1,2,3,4,సెంటర్లలో అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.శోభ, సౌభాగ్య, విజయ, రజిత, కవిత, గ్రేస్, ఆశవర్కర్స్, ఏఎన్ఎం, తల్లులు, గర్భిణీ బాలింతలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట జిల్లా రైస్‌మిల్లర్ల అధ్యక్షునిగా డి.ఎస్ రవిచంద్ర

మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:




మహబూబాబాద్ రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా డి.ఎస్ రవిచంద్ర మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. దశాబ్దకాలంగా జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులుగా కొనసాగుతున్న డి.ఎస్ రవిచంద్ర తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్ష పీఠాన్ని దక్కించుకున్నారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా ఓలం కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా రైస్‌మిల్లర్ అసోసియేషన్ బాధ్యులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పూర్తి కార్యవర్గం ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్ల యాజమానుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రైస్‌మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థపై విశ్వాసం కలిగేలా విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్15,ప్రభాతవార్త:

పోలీస్ వ్యవస్థపై విశ్వాసం కలిగేలా నిబద్ధతతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మంగళవారం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్‌లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాలని ఆదేశించారు. అలాగే కోర్టు విచారణకు సంబందించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. అనుమానితులను కోర్టులో హాజరుపరిచే సమయంలో వారిని సురక్షితంగా సమయానికి న్యాయస్థానానికి తరలించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కోర్టు డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థను బలోపేతం చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో డిసిఆర్‌బి డిఎస్పి గండ్రాతి మోహన్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, రూరల్ సిఐ సర్వయ్య పాల్గొన్నారు.




## మానుకోటలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో వెల్‌నెస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మోబిన్ అహ్మద్, మున్సిపల్ ఎంప్లాయిస్ జెఏసి కమిటీ నాయకులు సింగు రమేష్‌లు కోరారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి కేంద్రం లేనందున వైద్యం చేయించుకోవడానికి హన్మకొండకు వెళ్లాల్సి వస్తుందని తద్వారా తీవ్ర ప్రయాసానికి గురికావాల్సి వస్తుందన్నారు. ఎక్కువశాతం ప్రజలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోలేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులకు తెలియపరిచి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లాకేంద్రంలో వెల్‌నెస్ కేంద్రం ఏర్పాటుకు కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు రఫిక్, మున్సిపల్ ఎంప్లాయిస్ ప్రతినిధి భారత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట జెఏసి నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్15,ప్రభాతవార్త:



తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ జిల్లా నూతన కమిటీని మంగళవారం స్థానిక టిఎన్‌జీవోస్ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా వడ్డెబోయిన శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా మహ్మద్ రఫి, అడిషనల్ సెక్రటరీగా సంకా బద్రినారాయణ, కో చైర్మన్‌లుగా మురళీకృష్ణ, బలాష్టి రమేష్, భగవాన్‌రెడ్డి, కె.సుధాకరాచారి, షేక్ యాకుబ్, ఎన్.భాస్కర్, బిక్షంగౌడ్, మైన నాగయ్య, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్‌గా రోహిత్, ప్రసాద్, రవి, వైస్ చైర్మన్ ఎస్.రమేష్, సెక్రటరీస్‌గా లక్ష్మీకాంత్, శ్రీనివాస్, పబ్లిసిటీ సెక్రటరీగా వి.శ్రీనివాస్‌లు ఎన్నికైయ్యారు. అనంతరం నూతన చైర్మన్, జనరల్ సెక్రటరీలు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.మల్లారెడ్డి, యాకుబ్, చంచు శ్రీశైలం, దేవేందర్ రాజు, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాసూరి మృతికి ఐఎన్‌టీయూసీ నాయకుల సంతాపం

రుద్రంపూర్, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:

పీవీకే 5 ఉద్యోగి, కాంట్రాక్టుకార్మిక హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్రాధ్యక్షులు రాసూరి శంకర్ రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందారు. కొత్తగూడెం హనుమాన్ బస్తిలోని ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఐ ఎన్ టీ యు సి నాయకులు నివాలులర్పించారు. శంకరన్న కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వెలియజేయమైనది. ఐ ఎన్ టీ యు సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్, కేజీఎం ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, ఏరియా చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, సెంట్రల్ కమిటీ మెంబెర్ సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, వై శంకర్,ఆడప క్రిష్ణ, మంద సంజీవ్,జక్కుల సతీష్ సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## లీడ్ ప్రోగ్రాం ద్వారా మెరుగైన విద్యాబోధన

**శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి**

గణపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త



లీడ్ ప్రోగ్రాం ద్వారా మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని అందులో భాగంగానే మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలోలీడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యను బోధించేందుకు లీడ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు పుస్తకంలోని విషయాలే కాకుండా విజువల్స్ రూపంలో చూపించడంలో లీడ్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. లీడ్ ద్వారా ఆడియో వీడియో ద్వారా విద్యార్థులకు బోధన సులభతరం అవుతుందని విద్యార్థులకు సోషల్ లో గ్రహాలు సైన్స్ లో శరీర ఆకృతి తదితర అంశాలు వివరించడంలో లీడ్ తేలికగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. లీడ్ ద్వారా దేశ విదేశాలలో భాష మాట్లాడే విధానాలు లీడ్ ద్వారా సులభతరం అవుతుందని ఐఐటి నీట్ ఫౌండేషన్ కు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలు విద్యార్థులకు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని రవి వివరించారు. డైరెక్టర్ శశిధరచారి ప్రిన్సిపాల్ స్వప్న చారి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అంబేద్కర్

**ప్రపంచ దేశాల కీర్తి కిరీటం డాక్టర్ బిఆర్ అంబేద్కర్.**

**నల్లబెల్లిలో అంబరాన్ని అంటిన అంబేద్కర్ జయంతి సంబరాలు**

**జ్ఞాన జ్యోతి స్ఫూర్తి యాత్రలో కదం తొక్కిన ఊరి జనం**

**సబండ వర్గాల సంఘీభావంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం.**

**ప్రభుత్వం ఏప్రిల్ మాసాన్ని దళిత మాసంగా గుర్తించాలి.**

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



మహనీయుల బాబు జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల జిల్లా కమిటీ చైర్మన్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ గ్రామం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి విద్యానగర్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం అర్ధరాత్రి వరకు సబండ వర్గాల సంఘీభావంతో నిర్వహించిన జ్ఞానజ్యోతి స్ఫూర్తి యాత్ర డప్పు చప్పుళ్ళు, డీజే పాటలతో జై భీమ్, జై అంబేద్కర్ నినాదాలతో శోభాయమానంగా సాగింది. సబండ వర్గాల ప్రజలు పిల్లాపాపలతో స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రపంచ కీర్తి కిరీటం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన విధానాలను వర్గాలంగ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం, సభా ప్రాంగణం జై భీమ్ జై అంబేద్కర్ ముక్తకంఠంతో మహనీయుని స్మరించడంతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కళ్యాణపు దేవేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరికే పరిమితం కాదని ప్రపంచ దేశాలకు కీర్తి కిరీటం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. మహనీయుల ఉత్సవాల కమిటీ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ బాబు జగ్జీవన్ రావు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల సమన్వయ సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం మా గ్రామానికి గర్వకారణం అని కితాబిచ్చారు. అనంతరం బిర్రు మహేందర్ మాదిగ జిల్లాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్చార్జిగా, ఉత్సవాల కమిటీ చైర్మన్గా ప్రజల గొంతుకగా సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీరు మహేందర్ మాదిగ తో పాటు గోలి సుధాకర్ లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల, వివిధ పార్టీల నాయకులు విద్యార్థులు మేధావులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.